జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 4 సంచిక 190 | హైదరాబాద్, ఏప్రిల్ 29 గురువారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

కావలెను

స్నేహ న్యూస్ ఛానల్ లో ఫుల్‌టైం

ఎస్ ఈ ఓ(SEO) వెబ్సైట్ ఆపరేటర్ కావలెను

ఆసక్తిగలవారు మీ ఫుల్ ప్రొఫైల్ తో

ఈ క్రింది నెంబర్‌లో సంప్రదించగలరు

8886656884

# మళ్లీ మొదటికొచ్చిన ఆర్టీసీ కధ



హైద్రాబాద్, ఏప్రిల్ 28, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ ఆర్.టి.సి కథ మళ్ళీ మొదటికి వచ్చిందా?కోవిడ్ మహమ్మారి రెండో దశ ప్రభావం దాదాపు అన్ని రంగాలను అతలాకుతలం చేసింది. దేనికీ మినహాయింపు లేదు. ఆయా రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు, వారి కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారింది. సామాజికంగాను, ఆర్థికంగాను సమస్యలు ఎప్పటికప్పుడు తీవరం అవుతున్నాయి. గత యాడాదున్నార కాలంగా తెలంగాణ ఆర్.టి.సి పరిస్థితి ఒక సమస్య తర్వాత మరొక సమస్య అన్నట్టు గానే ఉంది. కరోన భయంతో జనం బయటకి రావడం లేదు. ఒక వేల వచ్చినా వైరస్ కారనంగా బుస్సులెక్కేందుకే భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో సిబ్బంది జీతాలు, బస్సులు నడవకపోవడం వల్ల వచ్చే నష్టాలు రాష్ట్ర ఆర్.టి.సి కుదేలు చేస్తున్నాయి.కరోన మొదటి దశ కష్టాలు,నష్టాల నుంచి తీరుకూక ముందే ఈ రోడ్డు రవాణా సంస్థ ను ఈ రెండో దశ కోవిడ్ ఆటాడిస్తోంది. ఎప్పటికప్పుడు కేసులు పెరిగిపోవడంతో నష్టాలతోనే బస్సులను నడపక తప్పని పరిస్థితి తలెత్తింది. కరోన రెండవ దశలో పరిస్థితి మరింతగా దిగజారింది. మార్చి వరకు ఎంతో కొంత మేర బస్సులను నడిపిన ఈ రెండు నెలల్లో పరిస్థితి మరింత తీవ్రమైంది. లక్షల సంఖ్య లో బస్సు సర్వీసులను తగ్గించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా లక్షల్లో నడిచిన **(మిగతా 2లో...)**



## కరోనా నుంచి కోలుకున్న సీఎం కేసీఆర్

హైదరాబాద్,ఏప్రిల్ 28, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు కరోనా నుండి కోలుకున్నారు. సీఎం కేసీఆర్ వ్యక్తిగత వైద్యులు డాక్టర్ ఎంవీ రావు ఆధ్వర్యంలోని వైద్య బృందం బుధవారం నాడు సీఎంకు కొవిడ్ పరీక్షలు నిర్వహించగా ఫలితం నెగిటివ్‌గా నిర్ధారణ అయింది. ఎర్రవల్లి వ్యవసాయక్షేత్రంలో ఐసోలేషన్‌లో ఉన్న సీఎంకు రాపిడ్ యాంటీజెన్‌తో పాటు ఆర్టీపీసీఆర్ పరీక్షలు నిర్వహించగా రాపిడ్ టెస్టులో నెగటివ్‌గా రిపోర్టు వచ్చింది. కాగా ఆర్టీపీసీఆర్ పరీక్షా ఫలితాలు రేపు రానున్నాయి.సీఎం కేసీఆర్‌కు స్వల్పంగా కొవిడ్ లక్షణాలు ఉండటంతో యాంటిజెన్ పరీక్షలు చేయగా పాజిటివ్‌గా నిర్ధారణ అయిన సంగతి తెలిసిందే. దీంతో ఐసోలేషన్‌లో ఉండాల్సిందిగా వైద్యులు సూచించడంతో వ్యవసాయక్షేత్రంలోనే సీఎం విశ్రాంతి తీసుకుంటున్నారు. వైద్యుల బృందం సీఎం ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తుంది.



## ఆక్సిజన్‌కు కొరత లేదు: మంత్రి జగదీష్‌రెడ్డి

నూర్యాపేట,ఏప్రిల్ 28, ప్రజాపాలన ప్రతినిధి: జిల్లా జనరల్ ఆస్పత్రిలో మంత్రి జగదీష్‌రెడ్డి రెండో డోస్ కొవిడ్ వ్యాక్సిన్ వేయించుకున్నారు. సూర్యాపేట ప్రభుత్వాస్పత్రిలో ఆక్సిజన్ ట్యాంకర్‌ను మంత్రి పరిశీలించారు. ఆసుపత్రిలో కోవిడ్‌తో చికిత్స పొందుతున్న రోగులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడి వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. నల్లగొండ, సూర్యాపేట డియంహెచ్‌ఓలతో మంత్రి ఫోన్‌లో సమీక్ష నిర్వహించారు. సరిపడా వ్యాక్సిన్ సరఫరా చెయ్యండి, రెమ్‌డెసివిర్‌ను సత్వరమే అందుబాటులో ఉంచండని మంత్రి సూచించారు. టెస్టింగ్ కిట్లు పెంచాలని, పాజిటివ్ తేలితే చికిత్సలు సులభమని తెలిపారు. ఆక్సిజన్‌కు కొరత లేదు, కోవాక్సిన్, కొవీషీల్డ్ టీకాలు పెంచాలని డైరెక్టర్ శ్రీనివాసరావుకు ఆదేశించారు.

## ఐసోలేషన్ కేంద్రాలుగా ప్రభుత్వ స్కూల్స్, భవనాలు : వినోద్ కుమార్



హైదరాబాద్ ,ఏప్రిల్ 28, ప్రజాపాలన ప్రతినిధి: గ్రామాలు, పట్టణాల్లో కొవిడ్ బారిన పడుతున్న ప్రజల కోసం ప్రభుత్వ స్కూల్స్, సంస్థల భవనాలను ఐసోలేషన్ కేంద్రాలుగా వినియోగంలోకి తీసుకురానున్నట్లు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులతో మాట్లాడినట్లు వెల్లడించారు. ట్విట్టర్ ద్వారా వినోద్‌కుమార్ స్పందిస్తూ.. కరోనా సోకితే ఇంట్లో ఐసోలేషన్ కోసం తగినంత వసతి సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఇలాంటి వారి కోసం ప్రత్యేకంగా ఐసోలేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అందుకోసం గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను, కరీంనగర్ లోని శాతవాహన యూనివర్సిటీ, స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను, సిరిసిల్ల, వేములవాడలో పీటీసీ ని ఐసోలేషన్ కోసం అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సూచించినట్లు తెలిపారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లాలంటే నెగిటివ్ రిపోర్టు తప్పనిసరి



న్యూఢిల్లీ,ఏప్రిల్ 28, ప్రజాపాలన ప్రతినిధి: మే 2న నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం ఎన్నికల ఫలితాలు విడుదలయ్యే రోజు, అనంతరం జరిగే అన్ని విజయోత్సవ ర్యాలీలపై కేంద్ర ఎన్నికల సంఘం నిషేధం విధించిన విషయం విదితమే. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది కేంద్ర ఎన్నికల సంఘం. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి వెళ్లాలనుకునే అభ్యర్థులు, వారి ఏజెంట్లు కరోనా నెగిటివ్ రిపోర్టు తప్పనిసరిగా చూపించాలి. లేదా రెండు డోసుల టీకా తీసుకున్నట్లు ఆధారాలు చూపించాలి. ఈ రెండింటిలో ఏదో ఒకటి చూపిస్తేనే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతి ఉంటుంది. అయితే ఆర్టీపీసీఆర్ నెగిటివ్ రిపోర్టు కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లే కంటే 48 గంటల ముందు చేయించినది అయి ఉండాలని నిబంధన విధించింది. అంతకంటే ముందు రిపోర్టు చూపించడానికి వీల్లేదు.

## లాక్‌డౌన్ పెట్టడం కేసీఆర్‌కు ఇష్టం లేదు: హోంమంత్రి



హైదరాబాద్,ఏప్రిల్ 28, ప్రజాపాలన ప్రతినిధి: లాక్‌డౌన్ పెట్టడం సీఎం కేసీఆర్‌కు ఇష్టం లేదని, లాక్‌డౌన్‌పై ముఖ్యమంత్రి తుది నిర్ణయం తీసుకుంటారని హోంమంత్రి మహమూద్ అలీ స్పష్టం చేశారు. రాష్ట్రంలో కరోనా ఉధృతంగా ఉంది. ఈ నేపథ్యంలో హోంమంత్రి మహమూద్ అలీ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కరోనా పరిస్థితులపై పోలీస్ ఉన్నతాధికారులతో చర్చించామని తెలిపారు. త్వరలో రాష్ట్రంలోని పరిస్థితులపై కేసీఆర్ సమీక్ష నిర్వహిస్తారని ప్రకటించారు.సమీక్ష తర్వాత లాక్‌డౌన్‌పై కేసీఆర్ నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని, లాక్‌డౌన్ వల్ల ఆర్థిక ఇబ్బందులు చాలా వస్తాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో కరోనా కేసులు విపరీతంగా పెరుగుతున్నాయని, మరణాలు కూడా పెరుగుతున్నాయని మహమూద్ అలీ ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా కేసులను అసరాగ చేసుకుని బ్లాక్ మార్కెట్ దందా విచ్చలవిడిగా కొనసాగుతుందని మండిపడ్డారు. ఆక్సిజన్ నుంచి రెమిడిసివర్ ఇంజక్షన్ వరకూ బ్లాక్ మార్కెట్ దందా జరుగుతుందని తెలిపారు. బ్లాక్ మార్కెట్ దందాను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించామని తెలిపారు.

## నిరుద్యోగులు అధైర్యపడొద్దు.. ఎంతటి పోరాటానికైనా సిద్ధం: షర్మిల



హైదరాబాద్,ఏప్రిల్ 28, ప్రజాపాలన ప్రతినిధి: నిరుద్యోగులు అధైర్యపడవద్దని.. ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం తాను ఎంతటి పోరాటానికైనా సిద్ధమని వైఎస్ షర్మిల ట్విటర్ వేదికగా పేర్కొన్నారు. శ్రీకాంత్ అనే నిరుద్యోగి నోటిఫికేషన్లు రాలేదని ఆత్మహత్యకు పాల్పడిన విషయమై ఆమె ట్విటర్ వేదికగా స్పందించారు. “నిరుద్యోగులు అధైర్యపడద్దు. ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎంతటి పోరాటానికైనా నేను సిద్ధం. నిరుద్యోగ యువతను.. మీ అక్కగా నేను కోరేది ఒక్కటే. దయచేసి ఆత్మహత్యలకు పాల్పడొద్దు. రేపటి భవిష్యత్తు కోసం.. నేడు మార్పు తేవాల్సిందే. ఆ మార్పు కోసం మనం కలిసి పోరాడుదాం” అని షర్మిల ట్వీట్ చేశారు.కాగా.. ఉద్యోగ నోటిఫికేషన్లు లేవని.. ఇక వచ్చే అవకాశం లేదని ఇప్పటికే వరంగల్‌కు చెందిన ఒక నిరుద్యోగి ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. తాజాగా నల్లగొండ జిల్లా చండూరు మండలం పుల్లెంలలో మరో నిరుద్యోగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎలాంటి నోటిఫికేషన్లు వెలువడకపోవడంతో.. మనస్తాపానికి గురైన పాక శ్రీకాంత్ (25) అనే నిరుద్యోగి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.



## మరోసారి లాక్ డౌన్ అడుగులు



హైదరాబాద్, ఏప్రిల్ 28, :తెలంగాణలో మరోసారి లాక్‌డౌన్ తప్పదా..? కరోనా కట్టడికి లాక్‌డౌనే మార్గమా..? ఆంక్షలపై కేసీఆర్ సర్కార్ కసరత్తు చేస్తోందా..? ఆర్థిక భారం పడకుండా.. ప్రజలకు నష్టం జరగకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారా..? అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. కేసులు అంతకంతకూ పెరుగుతుండటంతో.. రాష్ట్ర వ్యాప్తంగా పాక్షిక లాక్‌డౌన్ పెట్టేందుకు కేసీఆర్ సర్కార్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.అటు దేశంలో.. ఇటు రాష్ట్రంలో కరోనా మహమ్మారి విజృంభిస్తోంది. దీంతో.. కట్టడి చర్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ అయ్యాయి. తెలంగాణలో రోజుకు 8 వేలకుపైగా కేసులు వస్తుండటంతో.. కట్టడి చర్యలపై దృష్టి పెట్టింది తెలంగాణ సర్కార్. కరోనా కట్టడికి చేయాల్సిన.. ప్రభుత్వం ముందున్న మార్గాలపై కసరత్తు చేస్తున్నారు అధికారులు. ఇప్పటికే నైట్ కర్ఫ్యూ పెట్టి కేసులు తగ్గించడంపై దృష్టి సారించారు.కానీ.. నైట్ కర్ఫ్యూతో కేసులు తగ్గకపోవడంతో ఏం చేస్తే కేసులు తగ్గుతాయనే అంశంపై దృష్టి పెట్టింది ప్రభుత్వం. కరోనా వ్యాప్తిని అడ్డుకునేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని భావిస్తోంది. ఇప్పటికే మాస్క్ ధరించడాన్ని తప్పనిసరి చేస్తూ ఆదేశాలివ్వడం.. స్కూళ్ల మూసివేత.. నైట్ కర్ఫ్యూను విధించినా పెద్దగా ప్రయోజనం లేకపోవడంతో.. పాక్షిక లాక్‌డౌన్ గురించి ఆలోచిస్తోంది? మే 2 తర్వాత దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి?.ఇప్పటికే కేంద్ర, రాష్ట్రాలు కరోనా కట్టడికి అనేక ప్రయత్నాలు చేస్తున్నాయి. చాలా రాష్ట్రాల్లో నైట్ కర్ఫ్యూ.. కంటోన్మెంట్ జోన్ల ఏర్పాటు.. మరికొన్ని రాష్ట్రాల్లో పాక్షిక లాక్‌డౌన్‌ని అమలు చేస్తున్నారు. ఇక తెలంగాణలోని చాలా గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా లాక్‌డౌన్ విధించుకున్నారు. మరోపైపు జనాలు విచ్చలవిడిగా బయటికి రావడం, కరోనా పేషెంట్లు కూడా క్వారంటైన్ పూర్తవకముందే రోడ్ల మీద తిరుగుతూ.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉండటం ప్రభుత్వాలకు సవాల్‌గా మారింది.పాక్షిక లాక్‌డౌన్ పెడితేనే బాగుంటుందనే ఆలోచనతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నట్లుగా సమాచారం. కేంద్ర ప్రభుత్వం మే నెల 2వ తేదీన ప్రత్యేకంగా సమావేశం కాబోతోంది. హైకోర్టు ఆదేశాలతో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే నైట్ కర్ఫ్యూ విధించింది. మరో రెండు రోజుల్లోనే కట్టడి చర్యలపై పూర్తిస్థాయిలో సమీక్షించి.. పాక్షిక లాక్‌డౌన్‌పై కేసీఆర్ సర్కార్ ఓ నిర్ణయం తీసుకోనుంది

హైదరాబాద్ తర్వాత వరంగలే

మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఉమ్మడి వరంగల్ జిల్లా కొంప ముంచుతోంది. ఎన్నికల ప్రచారం విస్తృతంగా జరగడం, కరోనా నిబంధనలు పాటించకపోవడంతో కోవిడ్ కేసులు భారీ స్థాయి?లో నమోదవుతున్నాయి. నిన్న ఒక్కరోజే 1423 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.మున్సిపల్ ఎన్నికల ప్రచారంతో వరంగల్ జిల్లాలో పాజిటివ్ కేసులు పెరుగుతున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ తర్వాత వరంగల్‌లోనే పాజిటివ్ కేసులు ఎక్కువగా ఉన్నాయి. కరోనా బాధితులతో వరంగల్ ఎంజీఎం కోవిడ్ వార్డ్ కిక్కిరిసిపోయింది. ఇవాళ్టితో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగియనుంది.తెలంగాణలో కరోనా డేంజర్ బెల్స్ మోగిస్తోంది. ఇప్పటి వరకూ ఎప్పుడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 10వేల 122 కేసులు నమోదయ్యాయి. తెలంగాణలో ఒక్క రోజులోనే ఇన్ని కేసులు నమోదు కావడం ఇదే తొలిసారి. మరోవైపు కరోనా మరణాల సంఖ్య కూడా పెరుగుతోంది. 24 గంటల్లోనే 52 మంది కరోనాకు బలైపోయారు. 6వేల446 మంది బాధితులు కరోనా నుంచి కోలుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కరోనా బారినపడి మరణించిన వారి సంఖ్య 2వేల94 కి పెరిగింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 69వేల221 యాక్టివ్ కేసులున్నాయి. ఇక, రాష్ట్రవ్యాప్తంగా నిన్న 99వేల 638 మందికి కరోనా పరీక్షలు చేశారు.కొత్తగా నమోదైన కేసుల్లో ఒక్క జీహెచ్‌ఎంసీ పరిధిలో కొత్తగా 1,440మంది కరోనా బారిన పడ్డారు. ఇక, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 751, రంగారెడ్డిలో 621, వరంగల్ అర్బన్‌లో 653, నిజామాబాద్‌లో 498, నల్లగొండలో 469, ఖమ్మంలో 424, మహబూబ్‌నగర్‌లో 417, కరీంనగర్ జిల్లాలో 369 చొప్పున నమోదయ్యాయి.

## తెలంగాణ కాంగ్రెస్ కు కొత్త రక్తం

హైదరాబాద్, ఏప్రిల్ 28,:తెలంగాణలో కాంగ్రెస్ కు కొత్త ఇన్ ఛార్జిని నియమించాల్సిన అవసరం ఉందంటున్నారు. సాగర్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యమని కాంగ్రెస్ నేతలు విశ్వసిస్తున్నారు. ఆ వేడిని చల్లార్చకుండా ఉండాలంటే కొత్త పీసీసీ చీఫ్ తో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జిని కూడా మార్చాలని పార్టీ హైకమాండ్ భావిస్తుంది. దీంతో కొత్త ఇన్ ఛార్జిగా ఎవరు వస్తారన్న దానిపై కాంగ్రెస్ పార్టీలో తీవ్ర చర్చ జరుగుతోంది.ప్రస్తుతం రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జిగా మాణికం ఠాగూర్ వ్యవహరిస్తున్నారు. ఆయన పెద్దగా ఇటీవల కాలంలో పట్టించుకోవడం లేదు. దుబ్బాక ఉప ఎన్నికల తర్వాత మాణికం ఠాగూర్ గాయబ్ అయ్యారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికలను కూడా పెద్దగా పట్టించుకోలేదు. ఇక సాగర్ ఉప ఎన్నికలకు ఆయన పూర్తిగా దూరంగా ఉన్నారు. చివరలో వచ్చి మమ అనిపించారు. తమిళనాడు ఎన్నికల్లో బిజీగా ఉన్నారనుకున్నా, పెద్దగా తెలంగాణను పట్టించుకోలేదు. తెలంగాణ కాంగ్రెస్ నేతల రాజకీయాల పట్ల మాణికం ఠాగూర్ సంతృప్తి కరంగా లేరంటున్నారు. గ్రూపు విభేదాలతో సతమతమవుతున్న పార్టీని బలోపేతం చేయడం కష్టమేనని, తనంతట తానుగా ఇన్ ఛార్జి పదవి నుంచి తప్పుకోవడమే బెటర్ అని కాంగ్రెస్ ఇన్ ఛార్జి భావిస్తున్నట్లు సమాచారం. పీసీసీ చీఫ్ నియామకంలోనూ ఆయన మాట చెల్లుబాటు కాకపోగా ఆయనపై కాంగ్రెస్ నేతలు అధిష్టానానికి ఫిర్యాదు చేయడాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు. తనను కూడా తప్పించాలని మాణికం ఠాగూర్ పార్టీ కేంద్ర నాయకత్వాన్ని కోరినట్లు తెలిసింది. కాంగ్రెస్ తీరుపై ఆయన సమగ్ర నివేదికను రూపొందించి అధినాయకత్వానికి ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. పీసీసీ చీఫ్ గా సమర్థుడైన వారిని నియమిస్తే తప్ప ఇక్కడ పార్టీ బట్ట కట్టలేదని ఆయన నివేదిక సమర్పించనున్నట్లు తెలిసింది. మొత్తం మీద ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణ కాంగ్రెస్ కు కొత్త ఇన్ ఛార్జి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి.

# గ్రామ పంచాయతీలలో బ్లీచింగ్ పౌడర్ స్ప్రే చేయాలి

## జిల్లా కలెక్టర్ పౌసుమి బసు



వికారాబాద్ ఏప్రిల్ 28 ప్రజాపాలన బ్యూరో : కోవిడ్ నియంత్రణలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలలో బ్లీచింగ్ పౌడర్ స్ప్రే చేయాలని, పారిశుధ్య పనులను చేపట్టి వాటర్ ట్యాంక్లను పరిశుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ పౌసుమి బసు సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి సర్పంచ్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీవోలు, గ్రామ కార్యదర్శులతో కోవిడ్ నియంత్రణ,వ్యాక్సినేషన్, పారిశుధ్యం, వారిధాన్యం కొనుగోలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో కరోనా తీవ్రతను బట్టి మెడికల్ క్యాంపులు నిర్వహించి టెస్టులు, చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరు గ్రామాలలో మాస్కులు ధరించి కోవిడ్ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.సర్పంచులు స్థానిక వైద్య అధికారులను సంప్రదించి 45 సంవత్సరాలు దాటిన వారికి వాక్సినేషన్ చేయించాలన్నారు. మే 1 నుండి 18 సంవత్సరాలు దాటిన వారందరికీ కూడా వాక్సినేషన్ చేయించాలని తెలిపారు. వాక్సిన్ కొరత లేదని తెలియజేసినారు. గ్రామాలలో పారిశుధ్యం పనుల కొరకు అవసరమైన స్ప్రే, ఫాగింగ్ మెషిన్లు, బ్లీచింగ్ పౌడర్లు జీపీ నిధులతో కొనుగోలు చేసుకోవాలని తెలియజేసినారు. ప్రజా ప్రతినిధులు అందరు తమ ఆరోగ్యం పట్ల పూర్తి జాగ్రత్తలు వహించి గ్రామాలలో ప్రజలకు మంచి సేవలు అందించాలని కోరారు. కోవిడ్ నియంత్రణలో భాగంగా జిల్లాలో టోల్ ఫ్రీ నెంబర్ 18005996863 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇది శుక్రవారం సాయంత్రం నుండి పని చేస్తుందని తెలిపారు. ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 9.00 గంటల వరకు పని చేస్తుందన్నారు. కోవిడ్ కు సంబంధించిన సమస్యలపై మాత్రమే మాట్లాడాలని తెలియజేసినారు. జిల్లాలో రైతుల సౌలభ్యం కొసం 191 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం 06 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వరి ధాన్యం రైతుల నుండి సేకరించడం జరుగుతుందని తెలియజేసినారు. శుభ్రం చేసిన ధాన్యాన్ని తీసుకొని వస్తే మద్దతు ధర లభిస్తుందని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా జారీ చేయబడిన టోకెన్ల ప్రకారం వచ్చి ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు మాస్కులు తప్పక ధరించాలని సూచించారు. మే మాసం నుండి ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నందున గ్రామీణ ప్రాంతాలలో నకిలీ విత్తనాలు విక్రయించకుండ చూడాల్సిన బాధ్యత స్థానిక ప్రజా ప్రతినిధులదే అని తెలిపారు. రైతులు నష్టపోకుండా చూడాలని సూచించారు. భూగర్భ జలాలు తగ్గిపోవాడం వల్ల వరి పంటకు బదులు రైతులు అరుతడి పంటలు వేసుకొనేటట్లు చూడాలని, అలాగే సొయా బీన్స్ కు బదులు కంది, పెసర్లు, మినుములు పండిస్తే మంచి లాభాలు వస్తాయని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, జడ్పీ సి ఇ ఓ జానకి రెడ్డి, డాక్టర్ అరవింద్, జిల్లా పంచాయతీ అధికారి రిజ్వానా, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, సివిల్ సప్లై డి ఎం విమల తదితరులు పాల్గొన్నారు.

## అనాధశ్రమం నిర్వహణకు కాశెట్టి కుమార్ ఆర్థిక సాయం



బాలపూర్:(ప్రతినిధి) ప్రజాపాలన: ప్యారం విజయభారతి -విద్యాసాగర్ చారిటబులు ట్రస్ట్ (అనాధాశ్రమం) నాదర్గుల్ వ్యవస్థాపక చైర్మన్ స్వర్గీయ ప్యారం విద్యాసాగర్ ఆశయాలను కొనసాగించి, అనాధలకు సేవలు అందిస్తామని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బండి చంద్రయ్య పేర్కొన్నారు. బాలాపూర్ మండలం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామం సమీపంలో ఉన్నటువంటి ప్యారం విజయభారతి చారిటబుల్ ట్రస్ట్ అనాధ ఆశ్రమం ప్రాంగణం లో అనాధ ఆశ్రమం విద్యార్థులు, ట్రస్టు సభ్యుల ఆధ్వర్యంలో ప్యారం విద్యాసాగర్ ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని ప్యారం విద్యాసాగర్, విజయభారతి విగ్రహాలకు విద్యార్థులతో కలిసి ట్రస్ట్ సభ్యులు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం చైర్మన్ చంద్రయ్య మాట్లాడుతూ..... విజయ భారతి, విద్యా సాగర్ దంపతులు విద్యార్థులకు కాకుండా సమాజంలో ఆదర్శ దంపతులుగా నిలిచారన్నారు. ఆశ్రమంలో వారు లేరని చెప్పడానికి చింతిస్తున్నా ఆ పుణ్యదంపతులు ఎప్పుడు అనాధ ఆశ్రమం లోనే ఉంటూ, విద్యార్థులను ఎల్లవేళలా వెంబడి ఉంటూ దీవిస్తున్నారని, అదే విధంగా స్వర్గీయ ఆయన ఆశయ సాధన కోసం ట్రస్ట్ ముందుకు నడిపిస్తుందని చెప్పారు. ట్రస్ట్ సభ్యులు, దాతల సహాయ సహకారాలను తో అనాధ విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం తోపాటు చక్కటి విద్య అందిస్తున్నట్లు తెలియజేశారు. స్వర్గీయ ప్యారం విద్యాసాగర్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని, ప్యారం విజయభారతి ట్రస్ట్ అనాధ ఆశ్రమం నిర్వహణ కోసం, బడంగ్ పేట్ మున్నూరు కాపు సంఘం కోఆర్డినేటర్, ట్రస్ట్ సభ్యులు కాశెటి కుమార్, ప్యారం విజయభారతి ట్రస్ట్ చైర్మన్ బండి చంద్రయ్యకు 20 వేల రూపాయలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా కాశెట్టి కుమార్ మాట్లాడుతూ..... ట్రస్ట్ సభ్యునిగా వుంట్టూ, అనాధ ఆశ్రమం నిర్వహణ కోసం విద్యార్థుల సంక్షేమం కోసం తనవంతు సాయం సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు న్యాయవాది ఎస్. బాల్రాజ్, ఎన్. స్వరూప, సి. రామ్ చందర్, ఎస్ సి గోపాల్, కాశెట్టి కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కరోనా టీకాను ప్రతి ఒక్కరూ వేసుకోవాలి

### కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్



మేడిపల్లి, ఏప్రిల్28 (ప్రజాపాలన ప్రతినిధి) :కరోనా టీకాను ప్రతి ఒక్కరూ విధిగా వేయించుకోవాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ మొదటి డోస్ కరోనా టీకాను వేయించుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కరోనా వైరస్ వ్యాప్తి రెండో దశ విజృంభిస్తున్న తరుణంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. కరోనా వ్యాప్తి నివారించడంలో ప్రజలు భాగస్వాములు కావాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ముఖాలకు మాస్కులు, సామాజిక దూరం పాటిస్తూ, ప్రభుత్వ కరోనా నిబంధనలను అనుసరిస్తూ, జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు.

## మళ్లీ మొదటికొచ్చిన ఆర్టీసీ కథ

(మొదటి పేజీ తరువాయి)

బస్సుల సంఖ్య ఇప్పుడు వేలల్లో కి పడిపోయింది. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పరిస్థితి దారుణంగా ఉంది. కానిజం పావు శాతం మంది కూడా బస్సులు ఎక్కడం లేదని అధికారులు అంటున్నారు. అంతో ఇంతో జనం ఉండే రూటుల్లోనే ఉదయం, సాయంత్రం బస్సులు నడుస్తున్నాయి. మరి ఇప్పట్లో కరోన పరిస్థితి మెరుగయ్యే అవకాశం కనిపించడం లేదు. ప్రజలు కూడా ధైర్యంగా బయటికి రావడం లేదు.మరి ఇలాంటి పరిస్థితుల్లో రానున్న రోజుల్లో ఎన్న బస్సులు తగ్గే అవకాశం కనిపిస్తోంది. పరిస్థితి మరీ తీవ్రం అయితే జనంలేని మార్గాల్లో పూర్తిగా సర్వీసులను రద్దు చేయక తప్పదంటున్నారు. నడుస్తున్న బస్సుల ఆర్థిక భారాన్ని మోయాలంటే టికెట్ చార్జీలు పెంచి తీరాలి. మరి ప్రస్తుతం అలాంటి అవకాశం లేదు. ఎందుకంటే ఇప్పటికే బస్సురేట్ల మోత భారీగానే మోగింది అయినా కూడా రేట్లు పెంచితే తప్ప భారాన్ని భరించే పరిస్థితి లేదు. ఇటు నిర్వహణ భారాన్ని, అటు జీతాల భారాన్ని భరించాలంటే మళ్లి చార్జీల మోత వేయక తప్పదు. ఉన్న సర్వీసులనైన నష్టాలతో కొనసాగించలేరు కాబట్టి మనుగడ కోసమైనా మళ్ళీ చార్జీల మోత అనివార్యంగా కనిపిస్తోందని అంటున్నారు. కష్టమైన, నష్టమైనా సామాన్యుడి రవాణా సాధనం ఆర్.టి.సి ఒక్కటే అన్నది అందరికి తెలిసిందే.

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ



మేడిపల్లి, ఏప్రిల్28 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రంజాన్ తోఫాలను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిల్కానగర్ డివిజన్లోని మస్జిద్ ఈ నూర్ ఈ మదీనాలో 250 ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో సీఎం కేసీఆర్ ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాలు ఇవ్వడం నిజంగా చాలా గొప్ప విషయమని, ఆర్థిక పరిస్థితులు ఎంత ఇబ్బందికరంగా ఉన్నా కూడా ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా ఖచ్చితంగా ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ 29 రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం సోదరులను అదేవిధంగా అన్ని వర్గాలను అక్కున చేర్చుకొని ఇట్లాంటి కరోనా విపత్కర పరిస్థితుల్లో కూడా రంజాన్ పండుగను దృష్టిలో పెట్టుకొని వారికి దుస్తులు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, మస్జిద్ ఈ నూరు ఈ మదీనా అధ్యక్షులు మహమ్మద్ హనీఫ్, ఉపాధ్యక్షులు తాహెర్ ఖాన్, ప్రధాన కార్యదర్శి :అల్తాఫ్,మరియు మస్జిద్ సభ్యులు అబ్బో భాయ్, కాసిం షఫీ,మహమూద్, మరియు టీఆర్ఎస్ సీనియర్ నాయకులు పల్లె నర్సింగ్ రావు, ఏదుల కొండల్ రెడ్డి, రామ్ రెడ్డి, కొంపల్లి రాజ్ కుమార్, గడ్డం రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## అక్షర యోధులకు జోహార్లు: హరీష్ రావు



హైదరాబాద్: కరోనా సమయంలో ప్రజలకు వాస్తవాలను అందిస్తున్న జర్నిస్టలను మంత్రి హరీష్ అభినందనలు తెలిపారు. ట్విట్టర్ వేదికగా మంత్రి స్పందిస్తూ..."కరోనా కష్టకాలంలో ప్రజలకు వాస్తవాలు అందించడం కోసం ప్రాణాలను ఫణంగా పెడుతున్న జర్నలిస్ట మిత్రులకు హృదయపూర్వక నమస్కారాలు. మీరంతా సురక్షితంగా ఉండాలి. విధినిర్వహణలో కరోనా మహమ్మారి భారినపడి ఎందరో కలం వీరులు ప్రాణాలు కోల్పోతున్న తీరు నన్ను తీవ్రంగా కలచి వేస్తోంది. అక్షర యోధులకు జోహార్లు" అంటూ మంత్రి హరీష్‌రావు ట్వీట్ చేశారు.

## దళారీ వ్యవస్థ నిర్మూలనకు కొనుగోలు కేంద్రం

### కొనుగోలు కేంద్రాలు ప్రారంభంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్



మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు 29(ప్రజా పాలన)దళారీ వ్యవస్థ నుంచి రైతులను కాపాడడానికి పుణ్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. నెల్లికుదురు పిఏసిఎస్ పరిధిలోని నైనాల,నెల్లికుదురు కొనుగోలు కేంద్రాలను,శ్రీరామగిరి పరిధిలోని ఆలేరు సెంటర్ ను ఆయా సొసైటీల చైర్మన్లు కాసం లక్ష్మీ చంద్ర శేఖర రెడ్డి,గుండా వెంకన్న లతో కలిసి ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో రబీ ధాన్యం రికార్డు స్థాయిలోపండిందని ఇందుకు కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం తో పాటు వివిధ జలాశయాలను నిర్మించి నీటిని విడుదల చేయడమే అన్నారు.కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా మోసాల నుంచిరైతులకు విముక్తి కలుగుతుందన్నారు.అందుకే కర్షకులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇప్పటికే రైతుల కోసం రైతు బంధు రైతు బీమా 24 గంటల ఉచిత కరెంటు ప్రాజెక్టు నిర్మాణం చేసి నీటిని విడుదల చేయడం చేస్తోందని గుర్తుచేశారు.రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిందని అన్నారు.కరోనాపై మాట్లాడుతూ ..ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా మహమ్మారి నుంచి రక్షించుకోవడానికి ఎవరికివారు భౌతిక దూరం స్వీయ రక్షణ మాస్కులు ధరించడం శానిటైజర్ లు వాడడం ఇళ్ళలో ఉంటూ ఫంక్షన్లకు దూరంగా ఉండడం తదితర జాగ్రత్తలు పాటించాల న్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి,సర్పంచులు యాదగిరిరెడ్డి చింతకుంట్ల యాకయ్య బిక్కు నాయక్ రైతు బంధు సమితి జిల్లా మండల కోఆర్డినేటర్లు బాలాజీ నాయక్ వెంకటేశ్వర రెడ్డి పీఏసీఎస్ చైర్మన్లు కాశం లక్ష్మి చంద్రశేఖర్రెడ్డి గుండా వెంకన్న వైస్ చైర్మన్ భోజ్యానాయక్,టిఆర్ఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పరిపాటి వెంకట రెడ్డి యాసం రమేష్,నాయకులు కాలేరు శ్రీనివాస్, గుదే వీరరన్న గౌడ్,మీడియా ఇంచార్జ్ కసర బోయిన విజయ్ యాదవ్ దండం పల్లి సైదులు,పాల్గొన్నారు.



## ప్రభుత్వ సహాయం అందరికీ అందించాలి

### ట్రస్మా జిల్లా అధ్యక్షుడు రాపోలు విష్ణువర్ధన్ రావు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్28, ప్రజాపాలన : ప్రైవేటు విద్యాసంస్థలు లో పనిచేస్తున్న బోధన ,బోధనేతర సిబ్బందికి కరోనా కష్టాల నుంచి ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సహాయం నుప్రైవేట్ పాఠశాలలలో పనిచేసే సిబ్బంది అందరికీ అందేలా చూడాలని ట్రస్మా జిల్లా అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ రావు పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వం ప్రకటించిన ఆపాత్కాల భృతి 2000/- రూపాయలు మరియు 25కిలోల సన్న బియ్యం సహాయం ప్రైవేట్ పాఠశాలలలో పనిచేసే సిబ్బంది అందరికీ అందేలా చూడాలని ట్రస్మా జిల్లా సంఘం ఆధ్వర్యంలో జిల్లా పాలనాధికారి కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్ కు , జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు గార్లకు క వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో కేవలం 2108 మంది సిబ్బందిని లబ్ధిదారులుగా గుర్తించి వారికి ఈ పథకం అమలు చేశారని అన్నారు. ఇందులో సుమారుగా 350 మంది రేషన్ షాప్ నెంబర్ లు సరిగా లేకపోవడం, 200 మంది బ్యాంక్ అకౌంట్ యొక్క ఐఎఫ్ ఎస్ సి కోడ్ తప్పుగా ఉండడం వల్ల వారికి ప్రభుత్వ సహాయం అందలేదని పేర్కొన్నారు. జిల్లాలో సుమారుగా 5 వేల మంది బోధన, బోధనేతర సిబ్బంది ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్నారని కేవలం 2108 మందికి మాత్రమే లబ్ధి చేకూరిందని, మిగతా 2900 మందికి కూడా లబ్ధి చేకూరే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. అదేవిధంగా గత సంవత్సర కాలంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నామని, గతంలో జిల్లాలో సుమారు 1,300 మంది డ్రైవర్లు, క్లీనర్లు, ఆయమ్మలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశామని, మౌన దీక్ష చేశానని, ర్యాలీలు ధర్నాలు చేసి ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలో పనిచేసే సిబ్బందికి ఆర్థిక సహాయం చేసేలా ట్రస్మా జిల్లా సంఘం కృషి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కోశాధికారి సురభి శరత్ కుమార్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ గోపతి సత్తయ్య, పట్టణ అధ్యక్షులు ఉస్మాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కరోనా వ్యాక్సిన్ కోసం రిజిస్ట్రేషన్ కేంద్రం, హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చెయ్యాలి



బెల్లంపల్లి మార్చి 28 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి నియోజకవర్గం లో ఏర్పాటుచేసిన కరోనా వ్యాక్సిన్ కేంద్రాల్లో కనీస వసతులు కల్పించకుండా వ్యాక్సిన్ వేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే అనడం ఆయన అవివేకానికి నిదర్శనమని బెల్లంపల్లి అఖిలపక్షం తీవ్రంగా విమర్శించింది. బుధవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో బెల్లంపల్లి నియోజకవర్గం లో దాదాపు లక్ష 50 వేలమంది కరోనా వ్యాక్సిన్ కోసం ఎదురుచూస్తుంటే యువకులు వృద్ధులుఎక్కువ శాతం 18 సంవత్సరాలు పై బడిన వ్యక్తులు ఉంటారని వారికి ఎలాంటి అవగాహన కల్పించకుండా వ్యాక్సినేషన్ సెంటర్లలో కనీస సౌకర్యాలైన మంచినీరు కూర్చోవడానికి బెంచీలు కుర్చీలు నీడ కోసం సరిపడా షామియానాలు కూడా ఏర్పాట్లు చేయలేదని వ్యాక్సిన్ కోసం వచ్చిన ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని వాటన్నిటిని పరిష్కారం చేయకుండా వ్యాక్సిన్ తీసుకోవడానికి సిద్ధం కావాలని పిలుపునివ్వడం ఎంతవరకు సబబని వారన్నారు. లక్షకు పైగా ఉన్న వ్యక్తులకు దాదాపు ఎనిమిది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సింగరేణి హాస్పిటల్ లో కమ్యూనిటీ హాస్పిటల్ లో ఎలాంటి సౌకర్యాలు కల్పించారో ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్నట్లుగా వ్యాక్సిన్ కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెబుతున్నారని చేసుకుంటే సంబంధిత హాస్పిటల్ ఎక్కడికి వెళ్లాలి ఏ వ్యాక్సిన్ సెంటర్కి వెళ్లాలి చెప్పడానికి సిబ్బంది లేరని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లకు ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు కనీస అవసరాలకు ఖర్చు చేయకుండా కేవలం కాగితాలపై లెక్కలు మాత్రమే చూపెడుతూ నిధులను సంబంధిత డాక్టర్లే స్వాహా చేస్తున్నారని వారు ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి ఎప్పుడు కూడా వైద్య అవసరాల కోసం ఎమ్మెల్యే నిధులను ఖర్చు చేయలేదని ఇప్పటికైనా ఎమ్మెల్యే గారి నిధులతో హాస్పిటల్స్ కు ఆక్సిజన్ సిలిండర్ల కొరత లేకుండా ప్రతి మండలంలో ప్రభుత్వ అంబులెన్స్ అందుబాటులో ఉండే విధంగా హాస్పిటల్స్ కు వచ్చే వికలాంగులకు వృద్ధులకు వీల్చైర్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, చదువు రాని వారికి సహాయ పడే విధంగా సిబ్బందిని సమకూర్చాలని ప్రభుత్వం అంబులెన్సులు సరిపోయే అంత లేకపోతే అద్దె ప్రాతిపదికన అద్దె అంబులెన్సులను ఏర్పాటు చేయాలని, ఎమ్మెల్యే విడిది కార్యాలయ పరిసర ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయం, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని లేనియెడల అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తామని అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గెల్లీ జయరామ్ యాదవ్,గుండ చంద్ర మాణిక్యం సిపిఐ పట్టణ కార్యదర్శి అమానుల్లాఖాన్, టిడిపిజిల్లాఉపాధ్యక్షులు,బత్తుల మధు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగోగర్ల శంకర్, రెడ్ స్టార్ పార్టీ సిపిఐఎంఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుకాశీ సతీష్ కుమార్, ఇండియా ప్రజాబంధు పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులుమహమ్మద్ గౌస్, హెచ్ఎంఎస్ నాయకులుఆడెపు మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి తదితరులు హాజరైనారు.

## ఐసోలేషన్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేయండి:ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి మార్చి 28 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి ఏరియా హాస్పిటల్ లోని ఐసోలేషన్ కేంద్రంలో కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా సంబంధిత వెంటిలేటర్లను, ఆక్సిజన్ సిలిండర్లను, అత్యవసరమైన మందులను అన్ని పరికరాలను సమకూర్చాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సూచించారు. బుధవారం నాడు బెల్లంపల్లి ఏరియా సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ సంజీవరెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక డాక్టర్ అనిల్,తో ఏరియా హాస్పిటల్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండవ విడత కరోనా పాజిటివ్ కేసులు గణనీయంగా పెరుగుతున్న దృష్ట్యా ఐసోలేషన్ కేంద్రంలో బెడ్లను వెంటిలేటర్లను అత్యవసరమైన మందులను కొనుగోలు చేసి ఉంచాలని సంబంధిత ప్రత్యేక వైద్య నిపుణులను అందుబాటులో ఉంచాలని సూచించారు, ఐసోలేషన్ లో ఉన్న ప్రతి కరోనా పేషెంట్ కు వైద్యులు మరియు సిబ్బంది తగిన జాగ్రత్తలు చెపుతూ వారిలో మనోధైర్యం నింపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే నియోజకవర్గ ప్రజలు ఎవరు అనవసరంగా బయటకు రావద్దని అత్యవసర పరిస్థితుల్లో బయటకు రావలసి వస్తే మాస్క్ ధరిస్తూ భౌతిక దూరం పాటిస్తూ స్వీయనియంత్రణలో ఉంటూ తరచూ చేతులను శుభ్రం చేసుకుంటూ శానిటైజేషన్ చేసుకోవాలని, ప్రస్తుతం 45 సంవత్సరాలు దాటిన వారు మే 1వ తేదీ నుండి 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ తప్పకుండా కరోనా వ్యాక్సిన్ తీసుకోవాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తనను నేరుగా కలసి గాని చరవాణి ద్వారా గాని తెలియజేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లో సింగరేణి బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సంజీవరెడ్డి, డాక్టర్ అనిల్, మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## చేగొమ్మ పి ఎ సి ఎస్ వారు 599 మంది రైతులకు గాను 4 కోట్లు ల రుణాల పంపిణీ..



పాలేరు ఏప్రిల్ 28( ప్రజాపాలన ప్రతినిధి) ఖమ్మం జిల్లా:- కూసుమంచి మండలం చేగొమ్మ. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ చేగొమ్మ వారు 599 మంది రైతులకు గాను 4 కోట్లు ల రుణాలను ఈ రోజు ఉదయం పిఎసిఎస్ చైర్మన్ %ు%డీసీసీబీ డైరెక్టర్ ఐన ఇంటూరి శేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీ కందాల ఉపేందర్ రెడ్డి , మరియు డి సి సి బి చైర్మన్ కురాకుల నాగభూషణం, డి సి సి బి సీఈవో వీరబాబు , చేతులు మీదగా చేగొమ్మ రైతు వేదిక నందు చెక్కుల ద్వారా రుణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం నాకు జడ్పీటీసీ ఇంటూరి బేబీ, ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ అధ్యక్షులు సెట్రమ్ నాయక్, మద్దెలపల్లి మార్కెట్ కమిటీ అధ్యక్షులు మళ్లీడి అరుణ, వెంకన్న, చేగొమ్మ సర్పంచ్ రెడ్డిమళ్ల రమణమ్మ, జీళ్ళచేరువు సర్పంచ్ కొండ సత్యం,ఎంపీటీసీ లు ఉడుగు జ్యోతి,అంబాల ఉమ శ్రీనివాస్, కూసుమంచి సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీవెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ బొడ్డు నరేందర్,సొసైటీ డైరెక్టర్లు మరియు సంఘ సభ్యులు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



## నాలా పూడికతీత పనులను త్వరితగతిన చేయాలి:కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

మేడిపల్లి, ఏప్రిల్28 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ డివిజన్లో జరుగుతున్న నాలాల పూడికతీత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ మందుముల్ల రజితపరమేశ్వర్ రెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు. ఉప్పల్లో మెట్రో రైలు డిపో నుండి నల్లచెరువు వరకు ఉన్న నాలాలో పూడికతీత పనులను ఇటీవలనే కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. రజితపరమేశ్వర్ రెడ్డి బుధవారం మున్సిపల్ అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. సకాలంలో పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్, డిఈ నిఖిల్ రెడ్డి, ఏఈ వసంత, కాలనీ పెద్దలు తెల్కల మోహన్ రెడ్డి, నాగిరెడ్డి, వెంకటేష్, రాజేందర్ రెడ్డి, బూచి రెడ్డి, వీరయ్యా, రాములు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి మే 1వ తేదీ వరకు నీటి సరఫరా ఉండదు

### మిషన్ భగీరథ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్



వికారాబాద్ ఏప్రిల్ 28 ప్రజా పాలన బ్యూరో :ఎల్లారి, గౌరీదేవిపల్లి మధ్యన మిషన్ భగీరథ ఎంఎస్ మెయిన్ పైప్ లైన్ లీకేజీ మరమ్మతులు జరుగుచున్నవని మిషన్ భగీరథ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 29 గురువారం నుండి మే ఒకటి శనివారం వరకు మిషన్ భగీరథ నీటి సరఫరా జరుగదని వివరించారు. వికారాబాద్, తాండూరు, పరిగి నియోజకవర్గ గ్రామాలకు మరియు మున్సిపాలిటీలకు నీటి సరఫరా ఉండదని పేర్కొన్నారు. ప్రజలు మంచి నీటిని ముందే నిలువ ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



పరిగి, 28 ఏప్రిల్ ప్రజాపాలన ప్రతినిధి : పరిగి నియోజక వర్గం దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామంలో డి సి ఏ%శీ% ఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ వెంకటమ్మ వెంకటయ్య ప్రారభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళారుల చేతులో మోసపోకుండా కేసీ ఆర్ ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది అన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు డి సి ఎం ఎస్ ఇంచార్జి వెంకటయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

## మధిర మండలం నుంచి డెప్యూటేషన్ మీద వెళ్లిన డాక్టర్ ను వెంటనే వెనుకకు పంపించాలి



మధిర, ఏప్రిల్ 28, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మున్సిపాలిటీపరిధి హాస్పిటల్స్ లో పనిచేస్తున్న డాక్టర్స్ బదిలీ నిలిపి వేయాలనిమధిర కు ఐసోలేషన్ కేంద్రం ఎందుకు ఏర్పాటు చేయలేదు అని ప్రశ్నించిన మల్లు భట్టి విక్రమార్కలి మధిర కు వెంటనే ఐసోలేషన్ వార్డ్ ఏర్పాటు చేయాలి అని ఆదేశించిన మధిర శాసన సభ్యులు మల్లుభట్టి విక్రమార్కఈరోజు మధిర పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ తనిఖీ చేసి కరోనా రోగులకు ఇస్తున్న ట్రీట్మెంట్ ల గురించి, వ్యాక్సినేషన్ గురించి, కరోనా టెస్ట్ గురించి స్థానిక వైద్యులు లిశ్రావణ్ కుమార్లి గారిని అడిగి ఆరా తీసిన మల్లు భట్టి విక్రమార్క గారుమధిర ప్రాంతంలో మరియు ఆంద్రా నుంచి కూడా కరోనా రోగులు ఎక్కువగా గా మధిర గవర్నమెంట్ హాస్పటల్ కు వస్తున్నారని, మధిర గవర్నమెంట్ హాస్పిటల్ లో డాక్టర్ల కొరత తీవ్రంగా ఉందని వసతులు సరిగా లేవని..భట్టివిక్రమార్క గారి దృష్టికి తీసుకువచ్చారుభట్టి విక్రమార్క గారు వెంటనే %ణవీఱా% గారికి ఫోన్ చేసి ..మధిర లో ఎందుకు ఐసోకేషన్ కేంద్రం ఏర్పాటు చేయలేదు అని ప్రశ్నించారు.

మధిర హాస్పిటల్ పై సవతి ప్రేమ ఒలకబోస్తున్నారని.. వెంటనే మధిరలో ఐసోకేషన్ కేంద్రం ఏర్పాటు తో పాటు మధిర మండలం నుంచి ఇతర ప్రాంతాలకు డెప్యూటేషన్ మీద వెళ్లిన డాక్టర్స్ ను వెంటనే తిరిగి మధిర పంపించాలి అని ఆదేశించారువ్యాక్సిన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క వైద్యాధికారులకు సూచించారు. వ్యాక్సిన్ లేదా కరోనా టెస్ట్ ల కిట్స్ కొరత వస్తే వెంటనే తనకు సమాచారం ఇస్తే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య తక్షణమే పరిష్కరిస్తానని తెలిపారు. ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని కరోనా నిబంధనలను తప్పక పాటించాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారులు శ్రావణ్ కుమార్,అనిల్,శ్రీనివాస్,రమాదేవి,కాంగ్రెస్ నాయకులు వేమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సూరంసెట్టి కిషోర్, దార బాలరాజు, తూమాటి నవీన్ రెడ్డి,కర్నాటిరామారావు, ఎస్ కె జహంగీర్, పారుపల్లి విజయ్ కుమార్. జింకల కోటేశ్వరరావు, అదురి శ్రీను మొదలగు వారు పాల్గొన్నారు..




ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 29, ఏప్రిల్ 2021

# కరిగిపోతున్న మోదీ విశ్వరూపం

పదహారవ లోక్ సభ ఎన్నికల (2014) ప్రచారానికి ముందు ఒక రోజు ఢిల్లీ మెట్రోలో ఆఫీసుకు వెళుతుంటే కొందరు యువతీ యువకుల మధ్య జాతీయ రాజకీయాల్లో నరేంద్రమోదీ ఆవిర్భావం గురించి చర్చ జరుగుతుంటే ఆసక్తిగా విన్నాను. మోదీ అధికారంలోకి వస్తే దేశంలో అవినీతి అంతం అవుతుందని, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వారిలో కొందరు అభిప్రాయపడ్డారు. మరి గుజరాత్ లో జరిగిన అల్లర్లు, ఊచకోత గురించి ఒకరు ప్రస్తావించినప్పుడు సాఫ్ట్ వేర్ కంపెనీలో పనిచేస్తున్న ఒక యువతి ఆవేశంతో ఊగిపోయింది. 'మరెవరికి ఓటు వేయమంటారు దేశాన్ని అడ్డంగా దోచుకుంటున్న కాంగ్రెస్ ఓటు వేయమంటారా?' అని ప్రశ్నించింది. చుట్టూ ఉన్న వారిలో మెజారిటీ ఆమెకు మద్దతు పలికారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గట్లుగా అధికారంలోకి వచ్చిన తర్వాత మోదీ తనపై జనం అభిమానాన్ని నిలుపుకునేందుకు విశ్వయత్నాలు చేస్తూనే వస్తున్నారని చెప్పక తప్పదు. పెద్ద నోట్ల రద్దు తో పాటు కొన్ని నిర్ణయాలు ప్రజలను ఎన్ని కష్టాల పాలు చేసినా ఆయన ప్రజా వ్యతిరేకత తనను అంటకుండా చూసుకోగలిగారు. గత ఏడాది కరోనా మహమ్మారి ప్రవేశించినప్పుడు ఆయన ఇచ్చిన పిలుపులను జనం సీరియస్ గా తీసుకున్నారు. రకరకాల తాళ ధ్వనులను చేశారు. దీపాలు వెలిగించారు. ఆఖరుకు ఒక కమ్యూనిస్టు నాయకుడు కూడా దీపాలు వెలిగించారు. 2014కు ముందు మోదీ పట్ల ప్రజలు విశ్వాసం చూపడానికి, 2020లో మోదీ పిలుపును జనం పాటించడానికీ వాతావరణంలో తేడా లేదని చెప్పలేం. 2014లో కాంగ్రెస్ పదేళ్ల పాలన పట్ల ప్రజలు విసిగిపోయి అభివృద్ధి, సుపరిపాలన గురించి మోదీ చేసిన వాగ్దానాలను విశ్వసించారు. 2020లో ప్రజల మనసుల్లో అనేక ప్రశ్నలు తలెత్తుతున్నప్పటికీ ప్రతిపక్షాల్లో తాము అనుసరించదగిన, విశ్వసనీయత గల నేతలు లేకపోవడం,మోదీని మించిన నాయకుడు కనపడకపోవడం వల్ల వారు ఆయననే నమ్ముకోక తప్పని పరిస్థితి ఏర్పడింది. కాని కాలం ఎంత విచిత్రమైనది? సరిగ్గా ఒక్క ఏడాదిలోనే దేశ ప్రజల మనోభావాల్లో కరోనా, మోదీ విధానాలు అనేక మార్పులు తెచ్చినట్లు కనపడుతోంది. ప్రతిపక్షాల సమర్థత,ఒక బలమైన ప్రత్యామ్నాయ నాయకుడు ఆవిర్భవించకపోవడం పై సందేహాలు అదే విధంగా ఉన్నప్పటికీ మోదీ పట్ల వ్యతిరేకత ప్రతిపక్షాలపై అపనమ్మకాన్ని మించిపోయినట్లు కనపడుతోంది. ఇవాళ గూగుల్ లో నరేంద్రమోదీ అని టైప్ చేస్తే చాలు ఆయన పట్ల విమర్శలు, వ్యతిరేక వ్యాఖ్యలు ఎక్కువ కనపడుతున్నాయి. ఆయన ఏమి మాట్లాడినా, ఏ హావభావాలు ప్రదర్శించినా జనం విమర్శిస్తున్నారు. ఆయన ప్రసంగాలకు కొద్ది నెలల క్రితం వరకు ఉర్రూతలూగిన వారు 'ఇప్పుడు మీరు ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం మినహా ఇంకేం చేయగలరు? మీ వాగాడంబరాన్ని కట్టి పెట్టండి..' అని వ్యాఖ్యానిస్తున్నారు. ఆయన అనేక దేశాల్లో పర్యటించినప్పుడు ఎన్నో సానుకూల వ్యాఖ్యలు చేసిన విదేశీ మీడియా ఇప్పుడు ఆయనను ఒక అసమర్థుడుగా చిత్రిస్తున్నది. సినీతారలు,సాధువుల ద్వారా సానుకూల ప్రచారం కల్పించుకునే పరిస్థితులు ఇప్పుడు కనపడడం లేదు. 'ఒకవైపు వైద్య సిబ్బంది ప్రజలకు నిరంతరం సేవ చేస్తున్నా , దేశంలో కరోనా విపరీతంగా వ్యాపించేందుకు మోదీయే కారణమయ్యారు' అని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డా. నవజోత్ దహియా తాజాగా వ్యాఖ్యానించారు. ఒకప్పుడు మోదీని ఆకాశానికి ఎత్తేందుకు, ఆయనను మించిన దేశ భక్తుడు మరెవరు లేరని చిత్రించేందుకు సోషల్ మీడియా ఉధృతంగా ఉపయోగపడింది. ఇప్పుడు అదే సోషల్ మీడియా లో వ్యతిరేక ప్రచారం జరగకుండా అడ్డుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సి వస్తోంది. ఇంకా ఆశ్చర్యం కలిగిస్తున్న పరిణామం ఏమిటంటే నిన్నటివరకూ మోదీని సమర్థించిన అభిమాన గణం కూడా ఇప్పుడు ఆయనపై విమర్శలకు జవాబిచ్చేందుకు, ఆయనను భుజానికి ఎత్తుకునేందుకు ముందుకు రావడం లేదు. వారిలో కూడా అనుమానాలు మొదలైన దాఖలాలు కనపడుతున్నాయి. గత ఏడాదిగా మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, దేశంలో జరుగుతున్న పరిణామాలు ఇందుకు కారణమయ్యాయా? ఆయన ఆత్మనిర్భర్ దేశానికి దుర్భరంగా మారిందా? కరోనా విజృంభణ, శ్మశానాల్లో శవాలకు కూడా స్థానం లభించకపోవడం, ఆత్మీయులు, సన్నిహితులు, సహచరులు, హితులు ఒక్కొక్కరూ నేలరాలిపోతుండడం వ్యవస్థలపై, ప్రభుత్వంపై నమ్మకం చెరిగిపోవడానికి కారణమవుతోందా? చరిత్రపుటల్లో కి వెళితే గతంలో రాజీవ్ గాంధీ అధికారంలోకి వచ్చిన పరిస్థితులకూ, మోదీ అధికారంలోకి వచ్చిన పరిస్థితులకూ తేడా ఉన్నది కాని తొలిరోజుల్లో రాజీవ్ కలిగించిన ఆశలే మోదీ కూడా కలిగించారని చెప్పక తప్పదు. రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాత 'మిస్టర్ క్లీన్' గా గుర్తింపు పొందారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్న పార్టీ ఫిరాయింపులకు ఆయన అడ్డుకట్ట వేసేందుకు చట్టం చేశారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఆయన ప్రవేశపెట్టిన ఫిరాయింపు నిరోధక బిల్లును ఏ ఒక్కరూ వ్యతిరేకించలేదు. 'ఆయారాం గయారాం' సంస్కృతిని అరికట్టి నైతిక విలువలు లేని రాజకీయాలకు అడ్డుకట్ట వేస్తానని రాజీవ్ గాంధీ చేసిన ప్రకటనతో ఆయన ప్రతిష్ఠ తార స్థాయికి చేరుకుంది. 1985లో ఒడిషాలో కరువు పీడిత కలహంది జిల్లాకు వెళ్ళినప్పుడు అక్కడ పరిస్థితులు చూసి ప్రభుత్వం ఖర్చుపెట్టే ఒక్క రూపాయిలో కేవలం 15 పైసలే జనానికి చేరుతున్నాయని ప్రకటించి సంచలనం సృష్టించారు. దేశమంతా కమ్యూనికేషన్ అనుసంధానాన్ని పెంచి మధ్యతరగతి ప్రశంసలు అందుకున్నారు. 1985లో అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ రాజీవ్ కు ఘన స్వాగతం తెలిపిన తీరు ఆయన ప్రతిష్ఠను పెంచింది. అకాలీనేత సంత్ లాంగోవాల్ తో ఒప్పందం, అస్సాంలో అక్రమ వలసదారులకు వ్యతిరేకంగా ఉద్యమించిన నేతలతో సంధి కుదుర్చుకుని చరిత్రపుటల్లో కెక్కారు. 1985లో భారత జాతీయ కాంగ్రెస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా రాజీవ్ గాంధీ ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీని దళారులు, పైరవీకారులు చెదల్లా పట్టారని, రాజకీయ పార్టీలకు, స్వార్థపరులకూ మధ్య కుమ్మక్కును భగ్నం చేస్తానని అన్నప్పుడు హర్షధ్వానాలు మిన్నుముట్టాయి. కాని ప్రశ్నార్థకమైన అనేక నిర్ణయాల మూలంగా, మాటలకు తగ్గట్లు గా చేతలు లేకపోవడం, మధ్యదళారీలకు, కుంభకోణాలకు ఆస్కారం ఇవ్వడం, వ్యవస్థలను నీరుగార్చడంతో రాజీవ్ గాంధీ పాలన ప్రజలకు నిరాశనే మిగిల్చింది. నరేంద్రమోదీ పాలన అంతకంటే ఎక్కువ నిరాశనే మిగిల్చినట్లు స్పష్టమవుతోంది. అవినీతి నిర్మూలనపై ఆయన రాజీవ్ కంటే ఎక్కువ ఆశలు రగిల్చారు. పలు విదేశీయానాలు చేసి, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ను కౌగలించుకుని దేశానికి ఏదో మేలు జరుగబోతున్నట్లుగా సీన్ సృష్టించారు. కాని మోదీ ఏడేళ్ల పాలనను సమీక్షిస్తే గతంలో కంటే పరిస్థితులు మరింత దిగజారాయా అన్న అనుమానాలకు ఆస్కారం కలుగుతుంది. రాజీవ్ గాంధీ చేసిన ఫిరాయింపుల చట్టాన్ని నీరుకార్చేందుకు నరేంద్రమోదీ సారథ్యంలో బిజెపి మరో మార్గాన్ని ఎన్నుకుని ఏకంగా ప్రజాప్రతినిధులకు ప్రలోభాలను చూపి ప్రభుత్వాలను పడగొట్టడం, పార్టీలను బలహీనపరచడం చేసింది. వ్యవస్థలు మరింత బలహీనంగా మారాయి. రాజీవ్ గాంధీ విమర్శించిన మధ్య దళారీలు ఇప్పుడూ వ్యవస్థల్లో కొనసాగుతున్నారు. అనేక కాంట్రాక్టులు, రేవులు, విమానాశ్రయాలు వారికే దక్కుతున్నాయి. ఎన్నికల బాండ్లు కొనుగోలు చేస్తున్న అస్మదీయుల గురించి ఎవరికీ తెలియదు. రూపాయిలో 15 పైసలు కూడా పేద ప్రజలకు దక్కడం లేదని నాడు రాజీవ్ గాంధీ వాపోయారు కాని ఇవాళ రూపాయిలో 85 పైసలు కార్పోరేట్లకు, బడా వ్యాపారులకు దక్కేందుకు ప్రభుత్వ విధానాలు తోడ్పడుతున్నాయని విమర్శలు రేకెత్తుతున్నాయి. రాజకీయాల్లో ఒక వ్యక్తి తనను తాను మేరునగధీరుడుగా చిత్రించుకుని, తనను మించిన దేశ భక్తుడు లేదని ప్రచారం చేసుకుని, వ్యవస్థలకు అతీతంగా తనను తాను మార్చుకుని, మంత్రివర్గ సభ్యులను, ఇతర నేతలను అంగుష్ఠమాత్రులుగా మార్చి, టక్కుటమార గజకర్ణ, గోకర్ణ విద్యలతో, సకల రూపాలను తానే ప్రదర్శించినప్పుడు ప్రజలకు కూడా ఆయనపై ఆమేరకు నమ్మకాలు, ఆశలు పెరిగిపోతాయి. మోదీ అలాంటి అభిప్రాయాలను, ఆకాంక్షలను ఎగద్రోసినందువల్లే జనం గంటలు కొట్టడానికీ, పళ్లాలను మోగించడానికి సిద్ధ పడ్డారు. కాని ఇప్పుడు అదే జనం కళ్లలో నిండుతున్న నీళ్ల మధ్య మోదీ అనే విశ్వరూపం కరిగిపోతున్న దృశ్యం కనపడుతోంది. ప్రజాస్వామ్యంలో వ్యక్తి కేంద్రీకృత అధికారం మోతాదుకు మించిపోతే ఎటువంటి దుష్పరిణామాలు జరుగుతాయో ఇప్పుడు స్పష్టమవుతోంది. రాజీవ్ గాంధీ విఫలమైనప్పుడు ప్రతిపక్షాలకు కనీసం 125 సీట్లు లేకపోయినా పరిస్థితులు ప్రత్యామ్నాయానికి వీలు కల్పించాయి. ఇప్పుడవే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

# కరోనా సెకండ్ వేవ్.. పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం..

కరోనా సెకండ్ వేవ్ పిల్లలపై కరోనా వైరస్ తీవ్ర ప్రభావం చూపుతున్నది. పిల్లలు జాగ్రత్తగా ఉండాలి. కరోనా వైరస్ పిల్లలకు రాదు, ఏం కాదు అని ఎవరైనా అంటే వారిని అప్రమత్తం చేయాల్సి ఉంది. ఇండ్లల్లో ఒక సంవత్సరం నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న వారు తప్పనిసరిగా కరోనా వైరస్ పిల్లల మీద చూపే ప్రభావం గురించి తెల్సుకోవాలి. చిన్నారులపై కరోనా సెకండ్ వేవ్ తీవ్ర ప్రమాదకరంగా ప్రభావం చూపుతోందని వైద్యులు అంటున్నారు. గత ఏడాది వచ్చిన కరోనాకీ, ఇప్పుడున్న కరోనాకీ చాలా తేడా ఉంది. గతేడాది కరోనా అంత వేగంగా వ్యాపించలేదు. ఇప్పటి కరోనా వేగంగా వ్యాపిస్తోంది. దేశంలో ఈమధ్య కరోనా చిన్న పిల్లలు ముఖ్యంగా ఐదేళ్ల లోపు పిల్లలు, యువకుల్లో ఎక్కువగా వ్యాపిస్తోందని తెలుస్తోంది. దీనికి కారణం స్కూళ్లు, కాలేజీలు, విద్యాసంస్థలు తెరవడం అని తెలుస్తోంది. గతేడాది కరోనాతో ఆసుపత్రుల్లో చేరిన పిల్లల కంటే ఈ ఏడాది ఐదు రెట్లు ఎక్కువగా ఆసుపత్రుల్లో చేరినట్లు గణాంకాలు చెబుతున్నాయి. అంటే పిల్లలకు కరోనా సోకే అవకాశం ఐదు రెట్లు పెరిగినట్లే. కరోనా సోకుతున్న పిల్లల్లో 30 శాతం మంది 15 నుంచి 30 ఏళ్ల లోపు వారే అని తెలుస్తోంది. మనం పీల్చే గాలిలో కూడా కరోనా ఉన్నట్లే అని తెలుపుతున్నారు. ఇంట్లో ఉంటే కూడా మాస్క్ పెట్టుకోమంటున్నారు. ఇప్పటికీ బయట తిరిగే చాలా మంది మాస్కులు పెట్టుకోవట్లేదు. ఇక ఇళ్లలోనూ పెట్టుకోమంటే జరిగే పనేనా అనేది ఓ ప్రశ్న. చాలా మంది మాస్క్ పెట్టుకున్నా, సగమే పెట్టుకుంటున్నారు. దాన్ని నోటి కిందకు వదిలేస్తున్నారు. అలా మాస్క్ పెట్టుకున్నా, పెట్టుకున్నట్లే కాదు. మాస్క్ ఎలా పెట్టుకోవాలో, ఎందుకు పెట్టుకోవాలో పెద్దవాళ్లకు తెలుస్తుంది కానీ పిల్లలకు తెలియదు. కానీ వాళ్లు కూడా మాస్క్ పెట్టుకునేలా పెద్దవాళ్ళే ఒకటికి నాలుగుసార్లు చెప్పి అలవాటు చెయ్యాలి. అసలే ఇప్పుడు కరోనా వస్తే బయట ఆస్పత్రుల్లో బెడ్లు, ఆక్సిజన్ సిలిండర్లు ఏవీ సరిగా లేవు. అన్నీ కొరతే. చివరకు అంబులెన్సులు కూడా కొరతగానే ఉన్నాయి. అలాంటి విపత్కర పరిస్థితుల్లో ఉన్నాం. కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలి. తెలుగు రాష్ట్రాల్లో విజృంభిస్తున్న కొవిడ్ పసిపిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు మొత్తం 3,95,232 కేసులు నమోదవగా, అందులో 2.7శాతం (10,671) పదేళ్ల లోపు పిల్లలే కావడం గమనార్హం. ఇందులో 1.4శాతం (5,533) బాలురు, 1.3శాతం (5,138) బాలికలు ఉన్నారు. దాదాపు నెలన్నర (45 రోజుల) వ్యవధిలోనే అయిదు వేలకుపైగా పాజిటివ్ కేసులు నమోదయ్యాయంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. మొదటి దశలో పదేళ్లలోపు పిల్లల్లో అతి తక్కువగా 0.1 శాతం మందికి కరోనా సోకింది. రెండో దశ మొదలైన తర్వాత పిల్లలు ఎక్కువ సంఖ్యలో ఈ మహమ్మారి బారిన పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కొవిడ్ సోకిన పిల్లల చికిత్స కోసం ఆసుపత్రుల్లోనూ ప్రత్యేకంగా వార్డులు ప్రారంభమయ్యాయి. పిల్లల ఆసుపత్రుల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయిన తర్వాత వారిని మెరుగైన చికిత్స కోసం పెద్దాసుపత్రులకు పంపిస్తున్నారు. పిల్లలు ఆసుపత్రుల్లో చేరినప్పటికీ మరణాలు పెద్దగా నమోదవకపోవడం కొంత మేరకు ఊరట కలిగించే విషయం. ముందు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే రెండో దశలో పిల్లలు ఎక్కువగా కరోనా బారిన పడుతున్నట్లు వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. మొదటి దశలో తల్లిదండ్రులతోపాటు ఇతరులు పిల్లలకు వ్యాధి సోకకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. లాక్‌డౌన్, కంటెయిన్‌మెంట్ల వంటి చర్యలూ వ్యాధి నివారణకు తోడ్పడ్డాయి. కానీ రెండో దశలో ఈ పరిస్థితులు కనిపించడం లేదు. పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోకపోవడం, ఇతరులతో వారు సంచరించడం, కొన్నాళ్లపాటు పాఠశాలలు తెరవడం, మాస్కులు ధరించకపోవడం, భౌతికదూరం పాటించకపోవడం, శానిటైజ్ చేయకపోవడం తదితర కారణాలతో పిల్లలకు వ్యాధి వ్యాపిస్తోందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, ఇప్పటివరకు పెద్దలకు సంబంధించిన కొవిడ్ నివారణ చికిత్స విధానాలే అందుబాటులో ఉన్నాయి. కానీ పిల్లలకు సంబంధించి ప్రత్యేక ప్రొటోకాల్ రూపొందించలేదు. దీంతో ఎక్కువ వయసు కల వారికి ఇచ్చే మందులనే పిల్లల్లో వ్యాధి నివారణకు ఉపయోగిస్తున్నారు. కేంద్రం పిల్లల్లో వ్యాధి నివారణకు ప్రత్యేక ప్రొటోకాల్‌ను రూపొందించి ప్రచారం కల్పిస్తే వారిని కొవిడ్ నుంచి విముక్తి చేయవచ్చని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కరోనా రెండో దశ తీవ్రత దృష్ట్యా చిన్న పిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. పదేళ్లలోపు పిల్లల్లో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని పిల్లల బయట తిరగనీయరాదు. కరోనాతో ప్రాణహాని ఉంటుందని భయపడాల్సిన అవసరం లేదు కానీ పరిస్థితి విషమించే వరకు చూడకుండా జాగ్రత్తపడాలి. దగ్గు, జలుబు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సాధారణమేనని భావించకుండా వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లి పరీక్షలు చేయించాలి. ఇంట్లో సొంత వైద్యం శ్రేయస్కరం కాదు. కరోనా సోకిన పిల్లలకు వెంటనే చికిత్స అందించేలా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు ప్రభుత్వాలు కచ్చితమైన ఆదేశాలు ఇవ్వాలి. దేశంలో కరోనా సెకండ్ వేవ్ బీభత్సం సృష్టిస్తున్నది. దేశంలో రోజూ సగటున మూడు లక్షలకు పైగా కేసులు నమోదవుతున్నాయి. నవజాత శిశువు మొదలుకొని ఐదేండ్ల చిన్నారి వరకు అందరూ మహమ్మారి బాధితులుగా మారుతున్నట్టు చెబుతున్నారు. రెండో విడతలో తీవ్రంగా ప్రభావితమైన ఐదు రాష్ట్రాలు మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీలలో మార్చి 1 నుంచి ఏప్రిల్ 4 మధ్య 80వేల మందికిపైగా పిల్లలకు కరోనా సోకినట్టు ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఆ తర్వాత మరింత ఎక్కువగాకేసులు వస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఢిల్లీలో కరోనా బాధితుల్లో 65 శాతం మంది 45 ఏండ్లలోపువారేనని తెలుస్తోంది. మొదటి దశలో, గతేడాది డిసెంబర్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం దేశవ్యాప్తంగా మొత్తం కేసుల్లో 60 శాతం మంది 45 ఏండ్లలోపు వారుకాగా, మృతుల్లో మాత్రం వయోధికులే (88 శాతం)ఎక్కువగా ఉన్నారు. ప్రస్తుత రెండో దశలో మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో వైరస్ బారిన పడుతున్నవారిలో దాదాపు 50 శాతం మంది 45ఏండ్లలోపువారే. భారత్‌లో కరోనా సెకండ్ వేవ్ ఉప్పెనలా విరుచుకుపడుతున్నది. ఏప్రిల్ తొలి అర్ధభాగంలోనే దేశంలో 20.65 లక్షలకుపైగా కేసులు నమోదయ్యాయి. దీన్ని బట్టి వైరస్ ఎంతవేగంగా విస్తరిస్తున్నదో అర్థం చేసుకోవచ్చు. అయితే, మొదటి దశతో (ఫస్ట్‌వేవ్‌తో) పోలిస్తే రెండో దశలో (సెకండ్ వేవ్‌లో) వైరస్ వ్యాప్తి, లక్షణాలు, వ్యాధిబారిన పడుతున్న వయోవర్గం తదితర అంశాల్లో పలు వ్యత్యాసాలు ఉన్నాయి.దేశంలో మొదటి దశలో స్థానిక వేరియంట్లు (స్థానికంగా కనిపించే కరోనా వైరస్ రకాలు) పెద్దగా ప్రభావం చూపలేదు. అయితే ప్రస్తుత సెకండ్ వేవ్‌లో మాత్రం వీటిదే ప్రధాన పాత్ర. మహారాష్ట్రలో వెలుగుచూస్తున్న కేసుల్లో దాదాపు 60 శాతం స్థానిక ఉత్పరివర్తనాలకు సంబంధించినవేనని నిపుణులు చెబుతున్నారు. జ్వరం, ఒళ్లు నొప్పులు, వాసన, రుచి కోల్పోవడం, శ్వాస సంబంధిత సమస్యలు తొలి, రెండో దశల్లో సాధారణంగా కనిపించే లక్షణాలు. అయితే రెండో దశలో మాత్రం పలు కొత్త లక్షణాలను వైద్యులు గుర్తించారు. కళ్లు గులాబీ రంగులోకి మారడం, నీళ్ల విరేచనాలు, వినికిడి సమస్య తదితర లక్షణాలు ప్రస్తుతం రెండో దశలో కనిపిస్తున్నట్టు వైద్యులు చెబుతున్నారు. కాబట్టి పిల్లల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయకుండా ఎటువంటి అనారోగ్యం లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించి వారిని కాపాడుకోవాలి. ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో పిల్లల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ అధికంగా ఉండే అవకాశాలు ఎక్కువ. కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని కరోనా పరీక్షలు అధిక స్థాయిలో నిర్వహించి, కోవిడ్ రోగులను గుర్తించి వారి ఆరోగ్యాన్ని, ప్రాణాలను కాపాడాలి.



**- వాసిలి సురేష్**
**9494615360**

## పానుగోటి శ్రీనివాసరావు మంజుల పెళ్లి రోజు సందర్భంగా కోటిలింగాలలో పూజలు చేసిన పదిరే నారాయణరావు



వెల్గటూర్, ఏప్రిల్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : పానుగోటి శ్రీనివాసరావు మంజుల పెళ్లి రోజును పురస్కరించుకొని వెల్గటూర్ మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కోటిలింగాల పార్వతి కోటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ పదిరె నారాయణ రావు ఆధ్వర్యంలో తె.రా.స అధ్యక్షులు చల్లూరి రామచంద్ర గౌడ్, కార్యదర్శి సింహాచలం జగన్, వెల్గటూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గుండ జగదీష్ ప్రముఖ వైద్యులు బి.రామస్వామి తో కలిసి స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు వారి గోత్ర నామాలతో తోఅర్చన తదితర కార్యక్రమాలు బుధవారం రోజు నిర్వహించినారు. సందర్భంగా అర్చకులతో పానుగోటి శ్రీనివాసరావు మంజుల కుటుంబం క్షేమంగా ఉండాలని ఆశీర్వచనం నాయకులు చేయించారు. అదేవిధంగా రాజరంపల్లి సర్పంచ్ గెల్లు శేఖర్ ఆధ్వర్యంలో గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలన...



సారంగాపూర్, ఏప్రిల్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ సెర్ప్ ఆధ్వర్యంలో కోనాపూర్ అర్పపల్లి రేచపల్లి గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల్ స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి సందర్శించి పరిశీలించారు. పుస్తక నిర్వహణ సెంటర్లో ఏర్పాటు చేసిన సదుపాయాలను పర్యవేక్షించారు. వారివెంట ఎంపీడీఓ పుల్లయ్య ఏపీఎం సీసీ వివోఏలు తదితరులు ఉన్నారు.

## కరోనా నివారణకు నియమాలు పాటించాలి ఏసీపీ



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి కరోనా నివారణకు కఠిన నియమాలు పాటించాలని చౌటుప్పల్ ఏసిపి సత్తయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యాపార సముదాయాల వెంట వెళ్లి యజమాను లకు కరోనా పట్ల దుకాణాలకు వచ్చే వినియోగ దారులు మాస్కులు ధరించాలని,సామాజిక దూరం పాటించే విదంగా చర్యలు తీసుకోవాలని,లేనిచో వారికి అవగాహన కల్పించే విదంగా చర్యలు తీసుకోవాలని దుకాణాల యజమానులకు వివరించారు.కరోనా నివారణ పట్ల మాస్కులు లేనివారికి చాలాన్లు విధించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.ఆయనవెంట స్థానిక ఎస్సై రాఘవేందర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వలిగొండ మండలంలో 40 మందికి కరోనా పాజిటివ్


వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని వేములకొండ,వర్కట్ పల్లి,వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో బుధవారం 177 మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో 40 మందికి పాజిటివ్ నిర్ధారణ అయిందని,వారికి కరోనా పట్ల తీసుకోవాలిసిన జాగ్రత్తలు తెలిపి,వారిని హెూమ్ క్వారెంటైన్ చేశామని డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు.

## సాకి చెరువు సుందరీకరణ పనులను పరిశీలించిన పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చేరు, ఏప్రిల్ 28, ప్రజాపాలన ప్రతినిధి:సుమారు 20 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పటాన్ చేరు పట్టణంలోని సాకి చెరువు వద్ద చేపడుతున్న సుందరీకరణ పనులను స్థానిక శాసనసభ్యులు గూడెంమహిపాల్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఎండీఏ నుండి పది కోట్లు, జిహెచ్ఎంసి నుండి పది కోట్ల రూపాయలు చెరువు సుందరీకరణ పనులకు మంజూరయ్యాయని అన్నారు,అలాగే చెరువు కట్టపై 40 ఫీట్ల విస్తీర్ణంతో రోడ్డు, డివైడర్, హైమాస్ట్ లైట్లు, వాకింగ్ ట్రాక్, పార్కు, కూర్చునేందుకు బల్లలు, సెంట్రల్ లైటింగ్, గార్డెనింగ్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వివిధ శాఖల అధికారులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రమోద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నాలా పూడికతీత పనులను పర్యవేక్షించిన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



మేడిపల్లి, ఏప్రిల్28 (ప్రజాపాలన ప్రతినిధి) :చిల్కానగర్ డివిజన్లోని హై కోర్ట్ కాలనీ నుండి కావేరి నగర్ కల్వర్ట్ వరకు నాలా పూడికతీత పనులను మున్సిపల్ అధికారులతో కలిసి డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు. నాలా పూడికతీత పనులను సకాలంలో పూర్తి చేయాలని బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్, డిఈ నికిల్ రెడ్డి, ఏఈ రాజకుమార్ మరియు టీఆర్ఎస్ సీనియర్ నాయకులు పల్లె నర్సింగ్ రావు,ఏదుల కొండల్ రెడ్డి, బింగి శ్రీనివాస్,మాస శేఖర్ బాలు, భాస్కర్,ఫారుక్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ డైరెక్టర్తో ఫోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యే భట్టి





మధిర ఏప్రిల్ 28, ప్రజాపాలన ప్రతినిధి:మధిర సివిల్ గవర్నమెంట్ హాస్పటల్లోడాక్టర్స్ఫ్యూటేషన్ పై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ తో స్థానిక ఎమ్మెల్యే, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఫోన్లో మాట్లాడారు.కరోనా మధిరలో వ్యాప్తి చెందకుండా నిరోధించడంలో డాక్టర్స్ పాచాలాముఖ్యమైనదని ఇలాంటి తరుణంలో మధిర ప్రభుత్వ డాక్టర్లను బదిలీ చేయటం మంచిది కాదని, వాళ్ళని మధిరలో కొనసాగించేలా చర్య తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టరికి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మాలతి కి తెలియజేయగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలియజేశారు.హాస్పటల్లో పరిశీలించిన అనంతరం మీడియాతో భట్టి మాట్లాడుతూ కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాంశారు. ప్రతినియోజకవర్గంలో క్వారంటైన్ ఏర్పాటు చేయాలన్నారు.హాస్పిటల్ లో డాక్టర్ ల కొరతను భర్తీ చేయాలన్నారు.కరోనా వచ్చి సంవత్సరం అయినా హాస్పిటల్స్ లో బెడ్స్, ఆక్సిజన్ లేదని ఆరోపించారు.రోడ్ల మీదనే వైద్యం అందించే పరిస్థితి ఏర్పడుతుం దన్నారు.సీఎం ఉదసీన వైఖరే మరణాలకు కారణమన్నారు.ప్రజా ఆరోగ్య పై ప్రభుత్వంకు ఉన్న నిర్లక్ష్యంవే మరణాలకు కారణం.చచ్చే వాళ్ళు చావండి, బ్రతికే వాళ్ళు బ్రతకండి,ఉండవాల్లే మనల్లో అనే రీతిలో పాలనసాగుతున్న భట్టి.రాష్ట్ర ప్రభుత్వానికి సచివాలయం లేదు.అధికార యంత్రాంగం సరిగా నడిపే వాళ్ళు లేరు.సీఎం ఫామ్ హౌస్ లో పడుకుంటాడు.ఏ హాస్పిటల్ లో చూసిన లిమిటెడ్ గా టెస్టులు చేస్తున్నారు.30% జనాభాకు కరోనా ఉండి.డ్రామాలు, మాటలు చెప్పేవాళ్ళ పాలనలో ఉండటం వలన సమాజం అతలాకుతలం అవుతుంది.కరోనాను కష్టడి చేసిన కొన్ని దేశాలు ప్రశాంతంగా ఉన్నాయి.ఇండియా అంటే భయపడే స్థాయిలో మిగతా దేశాలున్నాయి. ఇప్పటికైనా అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడండి.ఇన్ని వేలమంది చనిపోతుంటే సెక్రటరీకి రాకుండా మౌంటర్ చేయకుండా.. పదవిలో కూర్చోకుండా పాలన ఎలా సాగుతుంది.యుద్ధ ప్రాతిపదికన సచివాలయం తెరవాలి. ముఖ్యమంత్రి, మంత్రులు మాటాలు అపి పనిచేయాలి. ఈ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ కర్ణాటక రామారావు విజయ్ జహంగీర్ బాలరాజుహాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి:కాంగ్రెస్ నాయకులు



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగందర్ రెడ్డి అధికారులను డిమాండ్ చేశారు.ఈ సందర్భముగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ధాన్యం కేంద్రాలకు ధాన్యం తరలించి నెలరోజులు గడుస్తున్నా కొనుగోళ్లు నామమాత్రంగా చేపట్టారు.మండల వ్యాప్తంగా ఐకెపి ఆధ్వర్యంలో 19 కొనుగోలు కేంద్రాలు,అరూర్ పిఏసీఎస్ ఆధ్వర్యంలో 9 కొనుగోలు కేంద్రాలు,వలిగొండ పిఏసీఎస్ ఆధ్వర్యంలో 13 కొనుగోలు కేంద్రాలు మొత్తం 31 కొనుగోలు కేంద్రాలలో సుమారుగా 35 వేల బస్తాల ధాన్యం తుకాలు వేసి నిల్వ చేశారు.3 రోజులుగా లారీలు అందక ధాన్యం రవాణా కావడంతో ధాన్యం ఎండకు ఎండి తుకాలు తగ్గిపోతాయని,దానితో మిల్లర్లు తుకాలు తగ్గాయని కొర్రెలు పెడతారని,రవాణా అయిన ధాన్యం మిల్లుల వద్దలారీలను 3 రోజులుగా ఆపి తాలు సాకుతో దిగుమతులు చేసుకోవడం లేదు.గాన్నీ బ్యాగులు,లారీల కొరత,హమాలీలు లేక దిగుమతుల కొరతతో రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారు.అధికారులు వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి లారీలను అందుబాటులోకి తెచ్చి ధాన్యం రవాణా చేసే విదంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# కార్పొరేషన్ మేయర్ పలు కాలనీల పర్యటన





బాలపూర్:(ప్రతినిధి) ప్రజాపాలన : కరోనా మహమ్మారి వైరస్ విలయతాండవం చేస్తుంది, కావున ప్రతి ఒక్కరు వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలని కార్పొరేషన్ మేయర్ అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని 17వ డివిజన్ లో పర్యటించిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. బుధవారం నాడు పలు కాలనీల పర్యటనలో భాగంగా రఘు హెూమ్స్ కాలనీలో శానిటేషన్ సిబ్బందితో హైపోక్లోరైడ్ ద్రావణాన్ని పిచికారి చేయించారు. నగర దీపిక లతో కలిసి శానిటేషన్ మరియు కరోనా పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... కరోనా విలయ తాండవం చేస్తుంది కాబట్టి ప్రతి ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కరోనా పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని మాస్క్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, భౌతిక దూరం పాటించాలని ఆమె ప్రజలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన వారు ప్రతిఒక్కరూ తప్పక వ్యాక్సిన్ వేసుకోవాలని అపోహలను నమ్మకుండా ధైర్యంగా వాక్సిన్ వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, నగర దీపికలు, సిబ్బంది .కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కరోనా వ్యాధిని ఆరోగ్యశ్రీలో చేర్చాలి:ఎంపీపీ రవీందర్ గౌడ్



జిన్నారం, ఏప్రిల్ 28, ప్రజాపాలన ప్రతినిధి:జిన్నారం మండలంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ఎంపీపీ దమ్మగౌని రవీందర్ గౌడ్ సమక్షంలో వైస్ ఎంపీపీ గంగూ రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సోలాక్పల్లి సర్పంచ్ దాసరి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కరోనా వ్యాధిని ఆరోగ్యశ్రీలో చేర్చాలని ధర్నా చెప్పటారు, ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కోవిడ్-19 ను వెంటనే ఆరోగ్యశ్రీలో చేర్చాలని, తెలంగాణ రాష్ట్రంలో కరోనా విజృంభిస్తున్న విషయం తెలిసిందేనని, దీంతో కరోనా భారిన ప్రజలు వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నారు,ఇక ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడ సౌకర్యాలు ఉన్నా, కరోనా వ్యాధిసోకిన వారు ఎక్కువ శాతం ఉండడంతో ప్రవైటు ఆసుపత్రుల్లో చికిత్సపైనే మొగ్గుచూపుతున్నారు, దీంతో ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు అధిక మొత్తంలో ఫీజుల వసూలు చేస్తున్నారని, కావాల్సిన మందులు సైతం బ్లాక్ మార్కెట్ కు తరలడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని, కరోనాను ఆరోగ్య శ్రీలో చేర్చడం ద్వార ప్రవేట్లో కనీస చికిత్స అవకాశాలు ఉన్నాయని,దీంతో పాటు ప్రజలకు ఎలాంటీ ఇబ్బంది లేకుండా ఉంటుందని ఎంపీపీ రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉట్ల ఉప సర్పంచ్ రవీందర్, మత్స్యకార సంఘం డైరెక్టర్ అందూరు సత్యనారాయణ, నరేందర్ గౌడ్,పుట్టి భాస్కర్,కంది ఎల్లయ్య,న్యాదారి ఈశ్వరయ్య,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## గ్యాస్,డీజిల్ స్మశాన వాటికలు త్వరలో ప్రారంభం:ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చేరు, ఏప్రిల్ 28, ప్రజాపాలన ప్రతినిధి:సుమారు 90 లక్షల రూపాయల అంచనా వ్యయంతో జిహెచ్ఎంసి నిధులతో పటాన్చెరు పట్టణ శివారులోని చిన్న వాగు సమీపంలో నిర్మించిన గ్యాస్, డీజిల్ స్మశాన వాటికను త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు,ఆయన బుధవారం జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో స్మశానవాటిక నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు,ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి తన జీవితకాలంలో చివరి మజిలీని ప్రశాంత వాతావరణంలో జరగాలని కోరుకుంటారని, ఇందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేలా రుసుములు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు,ఇప్పటికే స్మశాన వాటికకి సంబంధించి ట్రయల్ పనులు సైతం పూర్తయ్యాయని, కరోనా వ్యాధితో మరణించిన మృతదేహాలకు సుమారు 7500 రూపాయలు,సహజ మరణాల మృతదేహాలకు ఆరువేల రూపాయలు రుసుము చెల్లించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు, ఇది పూర్తి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో స్మశాన వాటిక ను నిర్మించినట్లు ఎమ్మెల్యే తెలిపారు,ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,డిప్యూటీ కమిషనర్ బాలయ్య, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## అభివృద్ధి పనులను పరిశీలించిన సిఈఓ



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కృష్ణారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కొనసాగుతున్న పల్లె ప్రకృతి వనం,స్మశాన వాటిక,కంపోస్టు యార్డు,నర్సరీ నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతారెడ్డి పంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎల్లకొండలో హరిత హారంలో నాటిన మొక్కలకు రక్షణ కరువు

**ఎవరెస్ట్ శిఖర పర్వతారోహకుడు తిరుపతి రెడ్డి**



వికారాబాద్ ఏప్రిల్ 28 ప్రజాపాలన బ్యూరో : సీఎం కేసీఆర్ పల్లె ప్రగతి పనుల్లో భాగంగా హరిత హారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని ఎవరెస్ట్ శిఖర పర్వతారోహకుడు తిరుపతి రెడ్డి అన్నారు. బుధవారం నవాబ్ పేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామంలో హరిత హారంలో నాటిన మొక్కలను రక్షించాలని గ్రామ కార్యదర్శి ఎం.వెంకటలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎల్లకొండ గ్రామ శివారు నుండి గేటు వరకు సుమారు ఒక కి.మీ.రోడ్డుకు ఇరువైపుల మొక్కలను నాటించారు. నాటిన మొక్కలలో ఎక్కువ సంఖ్యలో కొన్ని ఎండిపోగా మరికొన్ని మొక్కలు అగ్నికి ఆహుతయ్యాయి. గ్రామాధికారుల నిర్లక్ష్యం కారణంగానే హరిత హారం మొక్కలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. హరిత హారంలో నాటిన మొక్కల విలువ సుమారు 7,81,166 రూపాయల నష్టం జరిగిందని పేర్కొన్నారు.

# మధిర ప్రజలకు ప్రాణసంకటం-కరోనా విజృంభణలో కీలక వైద్యాధికారులకు ఆకస్మిక డిప్యుటేషన్



మధిర , ఏప్రిల్ 28, ప్రజాపాలన ప్రతినిధి:మధిర ప్రజల ప్రాణాలకు విలువలేదా-వైద్యుల డిప్యుటేషన్ తో పడకేయనున్న ప్రభుత్వ వైద్యం సీఎల్పీ లీడర్,జిల్లా పరిషత్ చైర్మన్ ప్రాతినిధ్యం వహించే మధిరలో అడ్డగోలుగా ముఖ్య వైద్యుల డిప్యూటేషన్డిప్యుటేషన్ రద్దు చేయాలని ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల డిమాండ్ మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో అహర్నిశలు పనిచేస్తూ ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్న ఇద్దరు డాక్టర్లను ఆకస్మికంగా ఇతర ప్రాంతాలకు డిప్యుటేషన్ పై బదిలీ చేయటాన్ని ప్రజలు,ప్రజా సంఘాల నాయకులు వ్యతిరేకిస్తున్నారు.మధిర సివిల్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కె అనిల్ కుమార్, డాక్టర్ శ్రావణ్ కుమార్ లు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు.మధిర చుట్టు పక్కల గ్రామీణ ప్రాంతాలు కావటంతో పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యమే దిక్కయింది. డాక్టర్ శ్రావణ్,డాక్టర్ అనిల్ కుమార్ రోగులకు మెరుగైన వైద్యం అందించడంతో ఓపీ సేవలు,గర్భిణీ స్త్రీలకు ప్రసూతి సేవలు మెరుగయ్యాయి. డాక్టర్ అనిల్ కుమార్ ఎండీ మెడిసిన్ విభాగంలో, డాక్టర్ శ్రావణ్ కుమార్ అనస్థీషియాగా విస్తృతంగా వైద్య సేవలు అందిస్తున్నారు.గత ఏడాది నుండి కరోనా కష్ట కాలంలో కూడా రోగులకు ఓపికతో వైద్య సేవలు అందించారు. ప్రస్తుతం కోవిడ్ వాక్సినేషన్ ప్రక్రియను ఎలాంటి ఆటంకాలు లేకుండా సమర్ధ వంతంగా నడిపిస్తున్నారు.వీరి వైద్య సేవలతో మధిరతోపాటు పక్కన ఉన్న ఆంధ్రా ప్రాతం నుంచి కూడా రోగులు వైద్య సహాయం పొందుతున్నారు.ఇప్పటికే ఈ ప్రాంతంలో కరోనా కేసులు రోజు రోజుకు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ సమయంలో వీరి సేవలు ప్రజలకు ఎంతో అవసరం ఉంది.ఇంత క్లిష్ట పరిస్థితుల్లో ఇద్దరు వైద్యాధికారులను ఒకేసారి డిప్యుటేషన్ పై బదిలీ చేయటంతో మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు చికిత్సలు నిలిచిపోయే ప్రమాదం పొంచివుంది.ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎల్పీ లీడర్ భట్టివిక్రమార్క,జిల్లా పరిషత్ చైర్మన్ లు ప్రజా ఆరోగ్యం దృష్ట్యా వారి డిప్యుటేషన్ రద్దు చేయాలని ప్రాంత ప్రజలు, ప్రజాసంఘాలు,అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## మధిర మృత్యుంజయ స్వామి దేవస్థానం ఈవో సత్యనారాయణ మృతి



మధిర ఏప్రిల్ 28, ప్రజాపాలన ప్రతినిధి:మధిర శివాలయం మృత్యుంజయ స్వామి దేవస్థానం మధిర ఈవోగా పనిచేస్తున్న పెద్ది సత్యనారాయణ ఆకస్మికంగా చనిపోవడం చాలా బాధాకరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నాము సంతాపం తెలియజేసిన వారు చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు మరియు పాలక మండలి సభ్యులు పూజారి రాయప్రోలు వెంకట సత్యనారాయణ శర్మ, రాధా, సావిత్రి, మరియు పులిచెర్ల సుబ్బారావు మాజీ శివాలయం చైర్మన్ కోమటి డి శ్రీనివాసరావు శివాలయం పాలకవర్గం లాయర్ విజయలక్ష్మి బాల కోటేశ్వరరావు అన్ని పార్టీల నాయకులు అధ్యక్షులు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపిన సూరం శెట్టి కిషోర్ వాసిరెడ్డి రామనాథం మిర్యాల రమణ గుప్తా దేవిశెట్టి రంగా టిఆర్ఎస్ నాయకులు తెలుగుదేశం నాయకులు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ నాయకులు సంతాపం తెలిపినారు

## మధిర డాక్టర్లకు నెలరోజులపాటు డిప్యుటేషన్ రద్దు



మధిర ఏప్రిల్ 28, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మున్సిపాలిటీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు,కలెక్టర్ ఆర్ వి కర్ణన్ గారు, డి ఎం హెచ్ ఓ మాలతీ గార్ల తో మాట్లాడి డిప్యుటేషన్ రద్దు చేయించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారుమధిర ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ శ్రావణ్ కుమార్ డాక్టర్ అనిల్ కుమార్ డిప్యుటేషన్ను నెలరోజులపాటు రద్దు చేసినట్లు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, డీఎంహెచ్ఓ మాలతితో మాట్లాడి మధిర డాక్టర్ల డిప్యుటేషన్ నెలరోజులపాటు రద్దు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## కరోనాతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి:కార్పొరేటర్ చేతన హరీష్



మేడిపల్లి, ఏప్రిల్28 (ప్రజాపాలన ప్రతినిధి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కరోనా నిబంధనలను పాటిస్తూ, కరోనా వైరస్ వ్యాప్తి నివారించడంలో ప్రజలు భాగస్వాములు కావాలని హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ కోరారు. కరోనా రెండో దశ విజృంభిస్తున్న నేపథ్యంలో కార్పొరేటర్ చేతన హరీష్ డివిజన్లోని రాంరెడ్డినగర్, కామాక్షిపురం, మధురానగర్, పాశంసత్తయ్య తదితర కాలనీలలో హైపోక్లోరైడ్ ద్రావణాన్ని పిచికారి చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కరోనా జాగ్రత్తలు తీసుకుంటూ, ముఖాలకు మాస్కులు, సామాజిక దూరాన్ని పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవి, ప్రధాన కార్యదర్శి నారాయణ దాస్, కోశాధికారి గోపాల్ యాదవ్, మరియు లింంగం, బిజెపి డివిజన్ సంయుక్త కార్యదర్శి పాశం ప్రవీణ్, ఓబిసి డివిజన్ ప్రధాన కార్యదర్శి శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర గవర్నమెంట్ హాస్పిటల్ లో డాక్టర్లు డెప్యూటేషన్ ను వెంటనే రద్దు చేయాలని అఖిలపక్ష పార్టీల అధ్వర్యంలో ధర్నా




మధిర ఏప్రిల్ 28, ప్రజాపాలన ప్రతినిధి: మధిర పట్టణంలో కరోనా కోరలు చాచుతూ విజృభిస్తున్న తరుణంలో మధిర గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్స్ ని డెప్యూటేషన్ మీద పంపటం సరైన విధానం కాదు అని..వెంటనే వాళ్ళ డెప్యూటేషన్ రద్దు చేసి మధిరలో కొనసాగేలా చూడాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంసెట్టి కిషోర్, సీపీఐ నాయకులు బెజవాడ రవి,పట్టణ బీజేపీ అధ్యక్షులు పాపట్ల రమేష్ కోరారు..మధిర గవర్నమెంట్ హాస్పిటల్ లో వసతుల ను చూసి నిర్ఘాంతపోయారు..అక్కడే చిన్న పిల్లల టీకాలు,అక్కడే కవిడ్ టెస్టింగ్,టీకాలు,సీజనల్ వ్యాధిలకుచికిత్సచేయటంబాగాలేదని.. అన్నారు..ప్రతి ఒక్కరికి టీకా వేయాలి,మధిరకీ వచ్చే వాక్సిన్ పెంచాలి అనివెంటనే కోవిడ్ సెంటర్ ను, స్కూల్ కి కానీ, మార్కెట్ యార్డ్ కు కానీ మార్చాలి అని ఫోన్ లో తెలియచేసారు..ఖమ్మంలో పాత బస్టాండ్ ను కోవిడ్ సెంటర్ గా మార్చినట్లు..మధిర మార్కెట్ యార్డ్ కు %ఎశీఙఱ% సెంటర్ మార్చాలి అని ధర్నా చేశారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూరంసెట్టి కిషోర్,సీపీఐ నాయకులు బెజవాడ రవి,బీజేపీ పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, పట్టణ మైనార్టీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు షైక్ జహంగీర్,యూవజన కాంగ్రెస్ నాయకులు నవీన్ రెడ్డి,మాజీ సర్పంచ్ కర్నాటి రామరావు మొదలగు వారు పాల్గొన్నారు...

## బోడుప్పల్ కార్పొరేషన్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం :డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్



మేడిపల్లి, ఏప్రిల్ 28, ప్రజాపాలన ప్రతినిధి:బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ పేర్కొన్నారు. కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల 2వ డివిజన్ కాకతీయనగర్ కాలనీలో 14 లక్షల మున్సిపల్ నిధులతో సీసీ రోడ్డు పనులను నగర మేయర్ సామల బుచ్చిరెడ్డి తో కలిసి డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ మాట్లాడుతూ కార్పొరేషన్ ప్రజలకు మంచినీళ్లు, విద్యుత్, రోడ్లు, డ్రైనేజ్, వైకుంఠ దమాలు వంటి సమస్యలను తీరుస్తూ, అభివృద్ధి పథంలో కార్పొరేషన్ను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చీరాల నర్సింహా, కాలనీ అధ్యక్షులు కోట్ల భాస్కర్,తెరాస నాయకులు జక్కల రాములు,నర్సింహారెడ్డి, కొత్త సాయి తేజగౌడ్,రమణారెడ్డి,లింగారెడ్డి,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించిన ఎంపీపీ



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధి లోని ఎదుల్లగూడెం గ్రామంలో ఎంపిటిసి నిధులు 2 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులను బుధవారం స్థానిక ఎంపిపి నూతి రమేష్ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి స్థానిక సర్పంచ్ బోడపట్ల భారతమ్మ జాన్ రెడ్డి, ఎంపిటిసి గూడూరు వెంకటరెడ్డి,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సెకండ్ వేవ్ కరోనా పై అవగాహన




మధిర ప్రజా ప్రతినిధి 28వ తేదీఈ రోజు మండల పరధిలో % దెందుకూరు ఏరియా లోని శ్రీరామ్ నగర్ సరిహద్దులో పనిచేస్తున్న సుభాబుల్ లోడ్ చేస్తున్న రైతు కూలీలకు జిల్లా వైద్య అధికారుల ఆదేశాల మేరకు ఇంచార్జ్ వైద్య అధికారిణి పుష్పలత మరియు గ్రామ ప్రథమ పౌరు రాలు (సర్పంచ్ )శ్రీమతి కోట విజయశాంతి వెంకటకృష్ణ గార్ల సూచనల మేరకు గ్రామంలో కరోనాపై ప్రజలకు సంపూర్ణం గా అవగాహనా కార్యక్రమంచేపట్టడం జరిగినది అని ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య తెలిపినారు. ఇందులో భాగంగా ఈ శ్రీరామ్ నగర్ ఏరియా లొ కూలీలకు సంపూర్ణంగా అవగాహనపరిచినారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ ప్రస్తుతం కరోనా విలయ తాండవం చేస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరు కరోనా రూల్స్ పాటించాలి అని ఎవరికైనా %ఎశీఙఱ% లక్షణాలు ఉంటెనే ప్రభుత్వ హాస్పిటల్ కు రావాలని ఒక ఇంటిలో ఎవరి కయినా కరోనా పాజిటివ్ ఉంటె ఆ వ్యక్తి కుటుంబంనకు చెందిన ప్రైమరీ కాంటాక్ట్ వ్యక్తులు 5 రోజులు తరువాత హాస్పిటల్ కీ వచ్చి పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. బౌతిక దూరం, చేతులు శుభ్రం, మాస్క్ ధరించటం సాధ్యమైనంత వరకు ఇంటి పట్టున ఉండటం వంటి పలు విషయాలు సంపూర్ణ ముగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది దెందుకూరు జి పి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో కరోనా వ్యాక్సినేషన్ కేంద్రం ఉండాలి

### తహశీల్దార్ కు వినతిపత్రాన్ని అందజేసిన బీజేపీ నేతలు

మల్లాపూర్, ఏప్రిల్ 28 ప్రజాపాలన ప్రతినిధి :మల్లాపూర్ మండలంలో ప్రతి గ్రామంలో కరోనా వ్యాక్సినేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ముద్దం సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో కలిసి బుధవారం తహశీల్దార్ రవీందర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మల్లాపూర్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరోనా నిర్ధారణ పరీక్షలు మరియు కరోనా వ్యాక్సినేషన్ రెండు ఒకే చోట నిర్వహించడం జరుగుతుంది. అలా రెండు ఒకే చోట కరోనా కు సంబంధించిన కేంద్రాలు ఉండటం వలన ఆసుపత్రికి వచ్చేందుకు ప్రజలు భయపడుతున్నారు. మండలంలోని ప్రజలకు కరోనాతో ఇబ్బందులు పడకుండా ప్రతి గ్రామంలో కరోనా వ్యాక్సినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయటం వలన ప్రజలకు ఎంతో శ్రేయస్కరం గా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మీ, టౌన్ అధ్యక్షులు లవంగా శివ కుమార్, ముత్యాల రాకేష్, నాగుల నవీన్ కుమార్, గడ్డం నవీన్ రెడ్డి, కొండా రాజశేఖర్, డాక్టర్ రాజారాం, అల్లిరెట్టి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.




## కల్యాణ లక్ష్మి పథకం ప్రతి ఆడబిడ్డకు గొప్ప వరం

### సాతారం సర్పంచ్ బొడ్డు సుమలత రాజేష్



మల్లాపూర్, ఏప్రిల్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): మల్లాపూర్ మండలం సాతరం గ్రామంలో గ్రామ పంచాయితి కార్యాలయం ఆవరణలో కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశానుసారం గ్రామానికి చెందిన ఏడుగురికి కళ్యాణ లక్ష్మీ చెక్కులను గ్రామ సర్పంచ్ బొడ్డు సుమలత రాజేష్ బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల్లో ఆడపిల్లల పెళ్లి వారి తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి , సాది ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డకు ఒక గొప్ప వరం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గున్నల శ్రీనివాస్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, విఆర్వో జాకీర్ ఉసేన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎం.పీ.పీ పొనుగోటి శ్రీనివాసరావు మంజుల పెండ్లి రోజు సంబరాలు నిర్వహించిన సముద్రాల రమేష్



వెల్గటూర్, ఏప్రిల్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండలం అంబర్ పేట గ్రామంలో మాజీ ఎమ్.పి.పి తె.రా.స రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాస రావు మంజుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా సంబరాలను తెలంగాణ ఆర్యవైశ్య సంఘ సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు సముద్రాల రమేష్ నిర్వహించారు. అంబారీపేట గ్రామ పంచాయతీ కార్యక్రమంలో మహిళా సంఘ సభ్యులు తో కలిసి బుధవారం తెలంగాణ ఆర్య వైశ్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సముద్రాల రమేష్ కేక్ కట్ చేసినారు. తె.రా.స మండల మహిళా నాయకురాలు ముంజాల మంగ, ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు ఎలుక లక్ష్మి, మల్లేశ్వరి, అల్లంల లక్ష్మి, జువ్వ సుగుణ, మేకల సుప్రియ,దూట లక్ష్మి, ప్రమీల, ఆరెల్లి శాంత మరియు గ్రామ పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | కొల్చారం | 9912532909 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| టి. సురేష్‌చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| అన్వర్ బాషా | కుత్బుల్లాపూర్ | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |

# పుదీనా వల్ల ప్రయోజనాలు ఎన్నో:డాక్టర్ ఆర్.శ్రీనివాస్



బెల్లంకొండ: (ప్రజా పాలన) :పుదీనా వాడటం వలన కలిగే ఉపయోగాలు ఈ వేసవి కాలంలో శరీరానికి ఎంతో ఉపయోగపడుతుందనీ డాక్టర్ ఆర్ శ్రీనివాస్ తెలిపారు వారాంతంలో కూరగాయలన్నీ కొనేశాక చివరాఖర్లో కొత్తిమీర, కరివేపాకు, పుదీనా కొనేస్తే ఇంక ఆ పూటకి ఇంటికి వెళ్ళిపోవచ్చు. పుదీనా ని వంటలో వాడడం వల్ల వంటకి మంచి రుచీ పరిమళం వస్తాయని కేవలం గార్నిష్షింగ్ కే కాక పుదీనా తో పుదీనా రైస్, పుదినా పచ్చడి, వంటివి కూడా చేస్తున్నే ఉంటారు.స్టమక్ అప్సెట్ కి పుదీనా మంచి చిట్కా

ఆస్మా పేషెంట్స్ కి రిలీఫ్ గా పుదీనావల్ల నోరు ఫ్రెష్ గా అవుతుంది, బాడీ చల్లబడుతుంది. అందుకే రిఫ్రెషింగ్ డ్రింక్స్ లో పుదీనా కూడా ఉంటుంది. పుదీనా ని ఇంటి పెరట్లో ఈజీగా పెంచుకోవచ్చు, లేదా బాల్కనీలో కుండీలో కూడా పెంచుకోవచ్చు. చూడగానే కంటికి ఆహ్లాదంగా, దగ్గరకి వెళ్తే కొద్దిగా ఘాటైన పరిమళంతో ఉండే ఈ పుదీనా యొక్క ఆరోగ్య ప్రయోజనాలేమిటో చూసేద్దాం

1.అరుగుదలకి..

పుదీనా ఇరిటేట్ అయి ఉన్న పొట్టని చల్లబరుస్తుంది. స్టమక్ అప్సెట్ కి ఇది మంచి చిట్కా. సరిగ్గా అరగాక పోవడం, ఇరిటబుల్ బవెల్ సిండ్రోం, కడుపు నొప్పి, గ్యాస్ ప్రాబ్లమ్స్ వంటి వాటి నుండి రిలీఫ్ ని ఇస్తుంది. జీర్ణాశయం లోని హాని కారక పదార్థాలని తొలగిస్తుంది. పొట్ట వద్ద కండరాలు రిలాక్స్ అయ్యేలా చేస్తుంది. హెవీ మీల్స్ తరువాత కొద్దిగా పుదీనా కలిపిన రైతా తీసుకుంటే ఎంతో మంచిది.

2. ఎలర్జీ దూరం..

పుదీనా లో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ అలర్జిక్ ప్రాపర్టీస్ ఉన్నాయి. రెగ్యులర్ గా పుదీనా తీసుకోవడం వల్ల, ప్రత్యేకించి శీతా కాలం లో, ఆస్మా పేషెంట్స్ కి రిలీఫ్ గా ఉంటుంది. ఎయిర్వే లో ఉండే కంజెషన్ ని తొలగించి తేలికగా ఊపిరి తీసుకోగలిగేలా చేస్తుంది.

3.జలుబు దూరం..

పుదీనా లో మెంథాల్ అనే ఒక కాంపోనెంట్ ఉంటుంది, ఇది ముక్కు దిబ్బడని తగ్గిస్తుంది. కఫాన్ని తగ్గించి శ్లేష్మం త్వరగా బయటకి పోయేలా చూస్తుంది. ఫలితంగా జలుబు వల్ల వచ్చే తల నొప్పి, ముక్కు దిబ్బడ నుండి మీకు రిలీఫ్ లభిస్తుంది.

4.బ్రెయిన్ ఫంక్షన్ ఇంప్రూవ్..

పుదీనా లో ఉండే అరోమాటిక్ ఆయిల్స్ వల్ల బ్రెయిన్ ఫంక్షన్ ఇంప్రూవ్ అవుతుందని స్టడీస్ చెబుతున్నాయి. పుదీనా ఫోకస్ పెరిగేలా చేస్తుంది. జ్ఞాపక శక్తిని పెంచుతుంది. ఆలోచనా శక్తిని కూడా పుదీనా పెంచుతుందని అంటారు.

5. నోటి దుర్వాసన మాయం

హెవీ మీల్స్ తరువాత కొద్దిగా పుదీనా నోట్లో వేసుకుంటే నోరు ఫ్రెష్ గా ఉంటుంది. ఉల్లి, వెల్లుల్లి వంటివి తింటే వచ్చే వాసనని పుదీనా పోగొడుతుంది. అయితే, పుదీనా కేవలం నోటి దుర్వాసనని పోగొడుతుంది, అంతే, కానీ నోటి దుర్వాసనకి కారణమయ్యే బ్యాక్టీరియాని మాత్రం ఏం చేయలేదు.

6.వేవిళ్ళ నుండి రిలీఫ్

పొద్దున్నే పుదీనా ని వాసన చూసినా, నాలుగైదు ఆకులు నోట్లో వేసుకుని నమిలినా వికారం తగ్గుతుంది. ప్రత్యేకించి వేవిళ్ళతో బాధపడే కాబోయే తల్లులకి మొదటి మూడు నెలలూ ఇది ఎంతో సహాయపడుతుంది చేస్తుంది.

7. ఒత్తిడి తగ్గిస్తుంది

ఒక చుక్క మింట్ ఆయిల్ తీసుకుని దాంతో నుదురు మీద రాస్తే మనసు ప్రశాంతంగా అవుతుంది. అలాగే, అప్పుడప్పుడూ మింట్ టీ కూడా తాగవచ్చు. దీని వల్ల ప్రశాంతంగా నిద్ర పడుతుంది కూడా.

8.స్కిన్ కేర్

పుదీనా లో ఉండే మెంథాల్, శాలీసిలిక్ యాసిడ్ వల్ల స్కిన్ క్వాలిటీ బాగా పెరుగుతుంది. కాంప్లెక్షన్ కూడా పెరుగుతుంది. యాక్నే ని తగ్గించవచ్చు. మీ స్కిన్ కేర్ రొటీన్ లో పుదీనా ని కూడా చేర్చుకోండి. ఇందులో ఉండే విటమిన్ ఏ వల్ల ఆయిల్ సెక్రెషన్స్ రెగ్యులేట్ అవుతాయి, ఫలితంగా ఎలాంటి మచ్చలూ లేని స్కిన్ మీ స్వంతమవుతుంది.

9. డెంటల్ హెల్త్ . పూదీనా లో ఉండే యాంటీ ఇంఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ ప్రాపర్టీస్ వలన ఓరల్ క్యావిటీ పూర్తిగా క్లీన్ అవ్వడమే కాక పళ్ళూ, చిగుళ్ళూ ఆరోగ్యంగా ఉంటాయి. అంతే కాక, పుదీనా నమలడం వల్ల ఎక్కువ లాలాజలం ఊరుతుంది, నోట్లో ఎక్కువగా ఉన్న యాసిడ్ కూడా రిమూవ్ అవుతుంది.

10. బరువు తగ్గడంలో హెల్ప్..

పుదీనాకి ఉండే డైజెస్టివ్ బెనిఫిట్స్ మీరు బరువు తగ్గడం లో కూడా హెల్ప్ చేస్తాయి. పుదీనా గాస్ట్రిక్ ఎంజైంస్ ని స్టిమ్యులేట్ చేసి తీసుకున్న ఆహారాన్ని శరీరం త్వరగా గ్రహించేలా చేస్తుంది. ఇందువల్ల మెటబాలిజం యొక్క రేట్ కూడా పెరుగుతుంది. ఫలితంగా అధిక బరువు తగ్గుతుంది. హెల్త్ విషయంలో ఎలాంటి కాంప్రమైజ్ లేకుండా ఇలా తేలికగా బరువు తగ్గవచ్చు.పుదీనా వల్ల ఫ్రెష్ టేస్ట్ మాత్రమే కాక ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ కూడా ఉన్నాయి. దీన్ని చాలా వంటకాల్లో యాడ్ చేయవచ్చు. స్నాక్స్ నుండి ఎపిటైజర్స్ వరకూ, మెయిన్ డిషెస్



నుండి డిసర్ట్స్ వరకూ పుదీనాని వాడుకో వచ్చు. నోటి దుర్వాసనని పోగొట్టడం నుండీ బరువు తగ్గడం వరకూ పుదీనా వల్ల ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయి. మింట్ టాబ్లెట్స్, మింట్ క్యాప్సూల్స్ ఉన్నా పుదీనా ని వంటలో వాడుకోవడమే ఎంతో మంచిది.

పుదీనా వాడకంలో కొన్ని జాగ్రత్తలు:

. 1 పుదీనా ఆకులు చాలా మృదువుగా ఉంటాయి. వీటిని ఎక్కువగా ఉడకబెట్టకుండా ఉండడం మంచిది. అందుకే వంటల్లో వీటిని చివరగా వేస్తుంటారు. ఇలా చేస్తే పుదీనా రుచీ, పరిమళం ఉంటాయి.

2. పుదీనా కొనేప్పుడు తాజా గా ఎలాంటి మచ్చ లేని ఆకుల్ని తీసుకోండి. ఇవి ప్లాస్టిక్ బ్యాగ్ లో ఫ్రిజ్ లో వారం వరకూ ఉంటాయి

3.పుదీనా తరిగేటప్పుడు షార్ప్ ఉన్న చాకుతో మృదువుగా కట్ చేయాలి. చాకు కొంచెం మొద్దు బారినా, మరీ ఎక్కువగా తరిగేసినా పుదీనా కి పరిమళం తగ్గిపోతుంది.

4. పుదీనా ఎక్కువగా తీసుకుంటే గుండెలో మంట, నోరు తడారిపోవడం, వికారం, వాంతులు వంటి సమస్యలకి దారి తీయవచ్చు.

5.గాస్ట్రో ఈసోఫేగల్ రిఫ్లెక్స్ డిసీజ్ (జీఈఆర్డీ) ఉన్న వారు పుదీనాకి దూరంగా ఉండాలి. అని డాక్టర్ ఆర్ శ్రీనివాస్ తెలియపరిచారు

# షర్మిలతో కాంగ్రెస్ కే ముప్పా..?

హైదరాబాద్, ఏప్రిల్ 28, :వుడు చేసిన మనుషులే అందరూ. కానీ రాజకీయాల్లో నేతలకు చాలా మందికి మాత్రం దిక్కూ దాతా దైవం కాంగ్రెస్ పార్టీనే. ఆ పార్టీ నుంచే ఎంతో మంది నేతలు వచ్చారు. ఇంకా వస్తున్నారు. అందుకే కాంగ్రెస్ బ్రాండ్ అలా ఇప్పటికీ వెలుగుతూనే ఉంది. ఇదే మాటను కాంగ్రెస్ లో పాత తరం నేత వి హనుమంతరావు అంటున్నారు. ఇపుడున్న నేతలంతా కాంగ్రెస్ తయారు చేసిన వారేనని ఎన్నో సార్లు వీహెచ్ అన్నారు ఇపుడు తాజాగా ఆయన వైఎస్ షర్మిల మీద సెటైర్లు వేస్తూ మీ నాయన వైఎస్సార్, మీ అన్న జగన్ కాంగ్రెస్ ప్రోడక్ట్ కాదా అంటూ గట్టిగానే నిలదీశారు.ఆ మాటకు వస్తే ఏపీలో చంద్రబాబు, ప్రస్తుతం తెలంగాణాను ఏలుతున్న కేసీయార్ వంటి వారు కూడా కాంగ్రెస్ నుంచి వచ్చినవారే. ఇంకా చెప్పుకుంటూ పోతే ఎంతో మంది నేతలు కాంగ్రెస్ వాసనతో ఉన్నవారే. కానీ ఇపుడు వీహెచ్ చూపు మాత్రం వైఎస్సార్ ఫ్యామిలీ మీద ఉంది. వారినే ఆయన గట్టిగా టార్గెట్ చేస్తున్నారు. నాడు వైఎస్సార్ దివంగతులు అయ్యాక జగన్ మీద పెద్ద ఎత్తున రాజకీయ బాణాలు వేసిన వారిలో వీహెచ్ ముందు వరసలో ఉన్నారు. కేంద్ర నాయకత్వంతో జగన్ కి చెడిపోవడానికి కూడా వీహెచ్ లాంటి వారే కారణం అని అంటారు.వైఎస్ షర్మిల పార్టీ పెట్టారు. టీయారెస్ నే ఆమె లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారు. కానీ టీయారెస్ పెద్ద నాయకుల నుంచి ఏ విధంగానూ స్పందన లేదు అదే సమయంలో బీజేపీ, కాంగ్రెస్ మాత్రం షర్మిల మీద విమర్శలు చేస్తున్నాయి. అందులో కాంగ్రెస్ మరీ ఎక్కువగా రియాక్ట్ అవుతోంది. ఈ విషయంలో వీహెచ్ లాంటి వారు ఎక్కడా తగ్గడంలేదు. ఎందుకు పార్టీ ఇక్కడ పెట్టావ్ అంటూ ఆయన మొదటి నుంచే ప్రశ్నిస్తున్నారు. మీ అన్నతో గొడవ వస్తే అక్కడే తేల్చుకోవాలి తప్ప తెలంగాణాలో పార్టీ ఏంటి అని గయ్యిమంటున్నారు. అంతే కాదు తెలంగాణా బిడ్డను అంటున్నావ్, ఉద్యమ కాలంలో నీవు ఎక్కడ ఉన్నావ్ అని కూడా షర్మిలను నిలదీస్తున్నారు.వైఎస్ షర్మిల పార్టీ నుంచి తొలి ముప్పు ఉన్నది మాత్రం కచ్చితంగా కాంగ్రెస్ కే అన్న విశ్లేషణలు ఉన్నాయి. ఆమె వైఎస్సార్ కుమార్తె. తండ్రి ఆ పార్టీకి దశాబ్దాల పాటు సేవలు చేశారు. ఏపీలో కాంగ్రెస్ బలాన్ని అంతా జగన్ తీసుకుపోయాడు. ఇపుడు తెలంగాణాలో జనాకర్షణ లేక కాంగ్రెస్ విలవిలలాడుతోంది. దాంతో షర్మిల వంటి పొలిటికల్ గ్లామర్ ఉన్న నేత, వైఎస్సార్ బ్రాండ్ ఇమేజ్ తో వస్తే కచ్చితంగా కాంగ్రెస్ లో పెద్దఎత్తున కదలికలు ఉంటాయని అంచనా కడుతున్నారు. దాంతోనే ఇపుడు షర్మిలను కాంగ్రెస్ నేతలు టార్గెట్ చేస్తున్నారు అంటున్నారు. అందరి కంటే ముందు వీహెచ్ ఈ పనిలో పడ్డారు. ఆమె కాంగ్రెస్ నేతలకు ఫోన్లు చేసి మరీ పార్టీలోకి ఆహ్వానిస్తోందని కూడా మండిపడుతున్నారు. ఏది ఏమైనా జగన్ వల్ల కాంగ్రెస్ కి నష్టమని నాడు బాగా ఊహించిన వీహెచ్ ఇపుడు షర్మిల విషయంలో వేస్తున్న అంచనాలు కూడా నిజం అయ్యేట్లుగా ఉన్నాయన్న మాట మాత్రం వినిపిస్తోంది.

# హరీష్ రావు వర్సెస్ రఘునందనరావు

మెదక్, ఏప్రిల్ 28, :హరీశ్‌రావుక సిద్దిపేటలో ఎంత పట్టుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆయనకు పోటీ వచ్చే వారే ఆ నియోజకవర్గంలో లేరు. 2018లో ఆయనపై పోటీ చేసేందుకే ప్రతివక్షాలకు నాయకులు దొరకలేదంటే.. ఆయన హవా ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఉమ్మడి జిల్లాలో ఆయన చెప్పిందే వేదం. ఆయన నిలబెట్టిన వ్యక్తే గెలుస్తాడు. ఇదంతా మొన్నటి దుబ్బాక ఎలక్షన్లకు ముందు మాట. కానీ ఇప్పుడు సీన్ కాస్త మారింది. రఘునందన్ రావు గెలువుతో హరీశ్ రావు ఓడిపోయారంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో మళ్లీ హరీవ్ రావు తనను తాను నిరూపించుకునే టైమ్ వచ్చింది.సిద్దిపేటలో తనకు ఎదురు లేదని ఎలాగైనా మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి మళ్లీ తన చరిష్మాను కాపాడుకోవాలని పక్కా ప్లాన్ తో ముందుకెళ్తున్నారు. ఎన్నడూ లేని విధంగా కేవలం బీజేపీ వాళ్లను మాత్రమే టార్గెట్ చేస్తూ సవాల్ విసురుతున్నారు. నిన్న ఆయన ఓ ప్రచార సభలో మాట్లాడుతూ.. బీజేపీ వాళ్లు బీడీ కార్మికుల పొట్ట కొట్టారని విమర్శించారు. జీఎస్టీ పెట్టి బీడీలు చేసుకునే వారిపై భారం మోపారని మండిపడ్డారు. బీడీ కార్మికులకు తామే పెన్షన్ ఇస్తున్నామని.. బీజేపీ వాళ్లు ఇస్తే ముక్కు నేలకు రాస్తానంటూ ఇన్‌డైరెక్ట్ గా రఘునందన్ రావుకు సవాల్ విసిరారు. దుబ్బాకలో గెలిచిన రోజే.. తాను సిద్దిపేటలో బీజేపీ జెండా ఎగరేస్తానని సవాల్ విసిరారు రఘునందన్‌రావు. ఎలాగైనా ఈ మున్సిపల్ ఎన్నికల్లో తన మార్కును చూపించాలని తెగ ప్రచారం చేస్తున్నారు. దీంతో ఇద్దరి మధ్య మాటల వేడి రాజుకుంటోంది.


# ఆదివాసీ గ్రామాల్లో కనిపించని కరోనా

అదిలాబాద్, ఖమ్మం, ఏప్రిల్ 28, :కరోనావైరస్ మహమ్మారి యావత్ ప్రపంచాన్ని వణికిస్తోంది. ఆ దేశం ఈ దేశం అని లేదు.. దాదాపు అన్ని చోట్లా వ్యాపించింది. కోట్లాది మంది ఈ వైరస్ బారిన పడగా, లక్షలాది మంది మృత్యువాత పడ్డారు. ఈ వైరస్ కు ఒకరి నుండి ఒకరికి వేగంగా సంక్రమించే లక్షణం ఉండడంతో ఇది రోజు రోజుకూ విస్తరిస్తోంది. కరోనా వైరస్ ప్రపంచం మొత్తం వ్యాపించిందని ఇన్నాళ్లూ భావించాం. దాని బారినపడని ఊరేలేదని, మనిషే లేదని అనుకున్నాం. కానీ, ఆ ఆదివాసీ గ్రామాలు, గూడెల్లో ఒక్క కరోనా కేసు కూడా లేదంటే నమ్ముతారా. అక్కడి ప్రజలకు కరోనా భయమే లేదు.. మాస్కులు, శానిటైజర్ల గోలే లదంటే విశ్వసిస్తారా.

ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా? వారి జోలికి మాత్రం వెళ్లలేదు..అవును.. నిజమే. ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా మహమ్మారి.. వారి జోలికి మాత్రం పోలేదంటే ఆశ్చర్యం కలగక మానదు. ఆ ఆదివాసీ గ్రామాలు ఉన్నది వేరే దేశంలోనూ లేక మరో ఖండంలోనో అనుకుంటే పొరపాటే. మన దగ్గరే. మన తెలుగు రాష్ట్రంలోనే. అదే తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఆ జిల్లాలోని గుండాల, ఆళ్లపల్లి, కరకగూడెం, పినపాక, ఇల్లెందు, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, అశ్వాపురం, చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని పలు అటవీ ప్రాంతంలోని ఆదివాసీ గ్రామాల్లో ఒక్కరంటే ఒక్కరు కూడా కరోనా బారిన పడకపోవడం గమనార్హం.ఆ గ్రామాల ప్రజలు తమ గ్రామాల్లోనే ఆకుకూరలు, కూరగాయలు పండించుకోవడం, అడవుల్లో లభించే దుంపలు, కాయలు, ఆకులు, చింతపూలు ఆహారంగా తీసుకుంటుంటారు. అడవుల్లో లభించే విప్ప పువ్వు, కాయలు వాడుతారు. విప్ప పువ్వును ఆహారంగా తీసుకుంటూ.. విప్ప కాయలను గానుగ పట్టి నూనె తయారు చేసుకుంటున్నారు. దీని వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని వారు చెబుతున్నారు. పైగా కూరగాయలన్నీ సేంద్రియ పద్ధతిలో పండిస్తున్నారు. తమ గ్రామాలు దాటి ఎలాంటి శుభకార్యాల కోసం ఇతర ప్రాంతాలకు కూడా వెళ్లట్లేదు. మాస్కులు, శానిటైజర్లు సైతం అవసరం లేకుండానే ఆయా గ్రామాల ప్రజలు నిశ్చింతగా ఉంటున్నారు. వినపాక నియోజకవర్గంలోని గుండాల మండలంలో 50 గిరిజన గ్రామాలుండగా.. 5 గ్రామాల్లో ఇంతవరకు కేసులు నమోదు కాలేదు. ఆళ్లపల్లి మండలంలో 40 గ్రామాలుండగా.. వీటిలో 5 గ్రామాల్లోనే కరోనా కేసులు నమోదయ్యాయి. కరకగూడెం మండలంలో 7 గ్రామాల్లో ఒక్క కేసూ నమోదు కాలేదు. పినపాక మండలంలోని పలు గ్రామాలు కోవిడ్ తమ దరికి చేరనీయలేదు. టేకులగూడెం, ఎర్రగుంట, పిట్టతోగు, ఉమేశ్ చంద్రనగర్, సుందరయ్యనగర్, తిర్లాపురం గ్రామాల్లో ఇప్పటివరకు ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. వారు మాస్కులు, శానిటైజర్లు వాడట్లేదు. అశ్వాపురం మండల కేంద్రానికి దూరంగా మారుమూల దట్టమైన అటవీ ప్రాంతంలోని మనుబోతులగూడెంలో ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. మనుబోతులగూడెం గ్రామపంచాయతీలో 4 గొత్తికోయ గ్రామాలున్నాయి. ఐతయ్య గుంపులో 41, మడకం మల్లయ్య గుంపులో 11, మనుబోతులగూడెం గ్రామంలో 20 కుటుంబాలు, సంతోష్ గుంపు 28, పొడియం నాగేశ్వరరావు గుంపు 20, వేములూరు గ్రామంలో 40 కుటుంబాలు ఉన్నాయి. ఇక్కడి వారు ఇతర గ్రామాలకు, శుభకార్యాలకు వెళ్లకపోవడం, ఎక్కువ శాతం ఆ గ్రామానికే పరిమితం కావడంతో కరోనాకు దూరంగా ఉన్నారు. పైగా ఈ గ్రామాలకు ఇతర ప్రాంతాల వారు వచ్చే పరిస్థితి కూడా లేదు. జూలూరుపాడు మండలంలోని బాడవప్రోలు గ్రామంలో ఇప్పటివరకు ఒక్క కోవిడ్ కేసు నమోదు కాలేదు. భద్రాచలం నియోజకవర్గంలోని చత్తీస్‌గఢ్‌కు సరిహద్దులో ఉన్న చర్ల మండలం వీరాపురం గ్రామంలో 36 కుటుంబాలకు చెందిన 185 మంది జనాభా ఉన్నారు. ఇక్కడా ఒక్క కోవిడ్ కేసు కూడా నమోదు కాలేదు. ఇల్లెందు మండలం ముత్తారపుకట్ట, పూబెల్లి పంచాయతీల్లో పలు గిరిజన గూడెంలలో కరోనా జాడలు లేవు. ముఖ్యంగా ముత్తారపుకట్టలో వీరాపురం, కోటగడ్డలో మాణిక్యారం పంచాయతీలో ఒంపుగూడెం, పూబెల్లి పంచాయతీలో పూబెల్లి, పూబెల్లి స్కూల్ గుంపు, దండగుండాలలో కరోనా ఒక్కరికి కూడా రాలేదు. వీరాపురంలో 100 కుటుంబాలు, కోటగడ్డలో 30 కుటుంబాలు, ఒంపుగూడెంలో 100 కుటుంబాలు, పూబెల్లిలో 75 కుటుంబాలు, పూబెల్లి స్కూల్ గుంపులో 100 కుటుంబాలు, దండగుండాలలో 40 కుటుంబాలు ఉన్నాయి. వీరాపురంలో లంబాడీ, ఆదివాసీలు మినహా మిగిలిన ఈ గూడేలన్నీ ఆదివాసీలవే. వీరు తెల్లవారుజాము నుంచి వ్యవసాయ పనుల్లో ఉండటంతో బయటకు వెళ్లే సమయం కూడా దొరకట్లేదు. ఇప్పటికీ గిరిజన ఆచార వ్యవహారాలు గూడేలలో సాగుతున్నాయి. కొత్తగూడెం నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమళ్ల గ్రామపంచాయతీలో గంగమ్మ కాలనీ ఆదివాసీగూడెం ఉంది. ఈ గూడెంలో 24 ఇళ్లు మాత్రమే ఉంటాయి. వీరంతా వారికి సంబంధించిన పోడులను సాగు చేసుకుంటున్నారు. అడవిలో దొరికే దుంపలు, ఆకుకూరలను తింటూ జీవనం సాగిస్తున్నారు. వీరంతా చింతపూలను ఎక్కువగా ఆహారంలో తీసుకుంటారు. సౌర విద్యుత్‌నే వాడుతారు. పాల్వంచ మండలం రాళ్లచెలక గ్రామంలో 300 కుటుంబాలు ఉన్నాయి. అంతా ఆదివాసీలే. అడవిలో దొరికే వాటితోనే జీవనం సాగిస్తారు. తునికాకు సేకరణ, అటవీ ఉత్పత్తులను సేకరించి అమ్మకాలు చేసి జీవనం సాగిస్తారు. ఉదయన్నే గంజి తాగుతారు. గటక తింటారు. పాల్వంచ మండలం ఎర్రబోరు ఆదివాసీ గూడెంలో 150 కుటుంబాలున్నాయి. వీరు వరి, జొన్న వంటి పంటలు సాగు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ గ్రామాలన్నింటిలోనూ ఇప్పటివరకు ఒక్క కరోనా కేసు కూడా నమోదు కాలేదు.ములుగు జిల్లా శనగకుంట గ్రామంలో 153 కుటుంబాలు, 482 మంది జనాభా, 252 మంది ఓటర్లు ఉన్నారు. గతేదాది(2020) నుంచి ఇప్పటివరకు కరోనా కేసు ఒక్కటీ నమోదు కాలేదు. గూడెం వాసులు ఎక్కువగా ఆకుకూర, బొద్దికూరలు, గురుజవెండి చెట్టు, పాత కాయలతో పచ్చడి చేసుకొని తింటారు. వ్యవసాయ పనులు, కూలీ పనులు చేసుకుంటారు. సాధారణగా లభించే కూరగాయలు, పప్పులు ఆహారంగా తీసుకుంటారు. తాగునీటి అవసరాలను బోరుబావుల ద్వారా తీర్చుకుంటారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తల సూచనలు, సలహాలను తప్పక పాటిస్తారు.ములుగు జిల్లా లవ్వాల గ్రామానికి చెందిన వాసం లక్ష్మి ఇప్పటివరకు మూడు సార్లు కరోనా పరీక్ష చేసుకుం టే అన్నిసార్లు నెగెటివ్ వచ్చింది. ఆమెకు మూడెకరాల వ్యవసాయ భూమి ఉంది. అవసరాల కోసం మాత్రమే బయటకు వెళ్తుంది. మిగతా రోజులు వ్యవసాయ పనులు చేస్తుంది. ప్రత్యేక పరిస్థితుల్లో తప్ప మాంసాహారం తీసుకోదు. పప్పు దినుసులు, ఆకుకూరలే ఆహారంలో ప్రధాన భాగం.

ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండలోనే, ఆకుకూరలే ఆహారం:

ములుగు జిల్లా ఎక్కెల గ్రామానికి చెందిన దుబ్బ కన్నమ్మ ఇప్పటివరకు రెండు సార్లు కరోనా పరీక్ష చేసుకుంటే నెగెటివ్ వచ్చింది. రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్న ఈమె అత్యవసర పని ఉంటే తప్ప గ్రామం నుంచి బయటకెళ్లదు. ఎక్కువగా పప్పుదినుసులు, ఆకుకూరలనే ఆహారంలో తీసుకుంటారు. వేసవిలో మొక్కజొన్న అంబలి తాగుతుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండలో పనులు చేస్తుంది. గ్రామం నుంచి బయటకు వెళ్తే మొఖానికి ఏదైనా టవల్ లాంటిది కట్టుకుంది. ఎవరినీ తాకకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటోంది. కరోనా మా దరిదాపుల్లోకి కూడా రాలేదు. రాదు



కూడా.. ఎందుకంటే మేం మానవ ప్రపంచానికి దూరంగా మారుమూల గ్రామాల్లో ఉంటున్నాం. జొన్నలు, రాగులు, కొర్రలు, సజ్జలను స్వయంగా పండించి వాటినే ఆహారంగా తీసుకుంటాం. ఆకుకూరలు, కూరగాయలు, నూనెలు వంటివి స్వయంగా సమకూర్చుకుంటాం. ఇవ్వనూనెలో శరీరంలో రోగనిరోధకశక్తిని పెంచే గుణం ఉంటుందని మా పూర్వీకులు చెప్పారు" అని చర్ల మండలం వీరాపురం ఆదివాసీ గ్రామస్తులు అంటారు.సమష్టి జీవన విధానమే మంత్రం:గిరిజన గూడేలలో నేటికీ సమష్టి జీవన విధానం వల్ల గిరిజనం ఒకే మాట, ఒకే బాటపై కట్టుబడి ఉంటున్నారు. ముత్తారపుకట్ట పంచాయతీలో వీరాపురం, కోటగడ్డలో కరోనా జాడలేదు. పంచాయతీ తరఫున హైపోక్లోరైట్, బ్లీచింగ్ పిచికారి చేస్తున్నాం. మైక్ ద్వారా ప్రచారం చేస్తున్నాం. కూరగాయలు పండించుకోవటం, పప్పులు ఇంటి నుంచే సేకరించుకోవడం, చింతపండు మా దగ్గరే ఉంటుంది. ఆరోగ్యం బాగోలేకుంటే గటక, జావ తాగుతారు. ఇలా బయటి ఆహార పదార్థాలంటేనే ముట్టుకోరు" అని ముత్తారపుకట్ట పంచాయతీ సర్పంచి మంకిడి కృష్ణ అంటారు.



# పాత రవితేజను చూపిస్తాడా?



మాస్ మహారాజా రవితేజ కెరీర్ ఆరంభంలో సహాయ దర్శకుడిగా పని చేశాడు. ఆ తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్టుగా కూడా చేశాడు. హీరోగా ఆఫర్లు దక్కించుకుంటూ వరుగసా సక్సెస్స్ లను దక్కించుకుంటూ ఏడాదిని అయిదు ఆరు సినిమాల చొప్పున చేస్తూ వచ్చాడు. ఆమధ్య ఎక్కువ సినిమాలు ఫ్లాప్ అవ్వడంతో రవితేజ సినిమాల సంఖ్య చాలా తగ్గించాడు. కాని మళ్లీ రవితేజ జోరు పెంచాడు. ఆయన వరుసగా సినిమాలు చేస్తూ వస్తున్నాడు. ఈ ఏడాది ఆరంభంలో వచ్చిన క్రాక్ సినిమా ఫలితంతో ప్రస్తుతం వరుసగా సినిమాలకు కమిట్ అవుతున్నాడు. క్రాక్ జోరును రవితేజ కొనసాగిస్తూ ఏకంగా అయిదు ఆరు సినిమాలను లైన్ లో పెట్టాడు. ప్రస్తుతం రమేష్ వర్మ దర్శకత్వంలో రవితేజ 'ఖిలాడీ' అనే సినిమాను చేస్తున్నాడు. షూటింగ్ దాదాపుగా పూర్తి అయిన ఈ సినిమాను జూన్ లేదా జులైలో విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. మరో వైపు రవితేజ వరుసగా కొత్త సినిమాలకు కమిట్ అయ్యాడు. ఇటీవలే కొత్త దర్శకుడు శరత్ మండవ దర్శకత్వంలో సినిమా పట్టాలెక్కింది. ఇక రవితేజ గతంలోనే త్రినాధ రావు నక్కిన దర్శకత్వంలో ఒక సినిమాను చేసేందుకు ఓకే చెప్పాడు. ఆ సినిమా కూడా లైన్ లో ఉంది. ఈ మూడు కాకుండా మారుతి దర్శకత్వంలో ఒక సినిమాను రవితేజ చేసేందుకు ఒప్పుకున్నాడు. అందుకు స్టోరీ లైన్ కూడా సిద్దంగా ఉందట. మంచు లక్ష్మి తో దొంగాట అనే సినిమాను చేసిన వంశీ కృష్ణ కు రవితేజ ఓకే చెప్పాడట. ఈ ఏడాది చివర్లో ఆ సినిమాను పట్టాలెక్కించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇవి మాత్రమే కాకుండా మరో రెండు మూడు సినిమాలు కూడా చర్చల దశలో ఉన్నట్లుగా తెలుస్తోంది. 2021 మరియు 22 లో కలిపి రవితేజ ఏకంగా అరడజనుకు పైగా సినిమాలను విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. గతంలో ఏడాదికి నాలుగు అయిదు సినిమాలు విడుదల చేసిన రవితేజ మళ్లీ ఇన్నాళ్లకు మునుపటి స్టైల్ లో స్పీడ్ తో దూసుకు పోతున్నాడు. వరుస సినిమాలు ఓకే కాని సక్సెస్ ల సంగతి ఏంటీ అంటూ నెటిజన్స్ ప్రశ్నిస్తున్నారు. ఆ ప్రశ్నకు కాలమే సమాధానం చెప్పనుంది.

## కరోనా వల్ల రష్మిక గ్లామర్ పెరిగిందట



ప్రపంచ వ్యాప్తంగా కరోనా కలిగిస్తున్న నష్టం అంతా ఇంతా కాదు. అయితే కరోనా నష్టంతో పాటు ఎంతో కొంత లాభం అయితే చేస్తుందని చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వేలల్లో ఒక్కరు ఇద్దరికి లాభం అయితే కలుగుతుంది. ఆ వేలల్లో ఒక్కరిగా టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా కూడా ఉందట. ఆ విషయాన్ని ఆమె స్వయంగా చెప్పుకొచ్చింది. రష్మికకు కరోనా వల్ల నష్టం తో పాటు లాభం కూడా చేకూరిందట. ఇటీవల రెగ్యులర్ గా సోషల్ మీడియాలో లైవ్ చిట్ చాట్ చేస్తున్న రష్మిక మందన్నా మరోసారి ఇన్ స్టా గ్రామ్ లో అభిమానులతో ముచ్చటించారు. రష్మిక మందన్నా అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఆ సమయంలో మీరు ఎప్పుడైనా డేట్ కు వెళ్లారా అంటూ ప్రశ్నించగా అసలు డేట్ అంటే ఏంటీ అంటూ ప్రశ్నించింది. అక్కడకు వెళ్లి ఏం చేస్తారు అనేది కూడా నాకు తెలియదు అంది. అయితే అడ్వెంచర్ స్పోర్ట్స్ కు వెళ్లడం మాత్రం ఇష్టమని చెప్పుకొచ్చింది. వర్చువల్ డేటింగ్ పై కూడా నమ్మకం లేదని చెప్పుకొచ్చింది. డేట్ అంటే తెలియకుండానే ప్రేమించావా.. రక్షిత్ తో ప్రేమ పెళ్లి నిశ్చితార్థం మొత్తం కూడా డేట్ కు వెళ్లకుండానే జరిగిందా అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. మరో అభిమాని అడిగిన ప్రశ్నకు సమాధానంగా కరోనా వల్ల బయటకు వెళ్లడం తగ్గింది. బయటకు వెళ్లక పోవడం వల్ల మేకప్ వేసుకోవడం లేదు.

## పాన్ ఇండియా మూవీకోసం కాలభైరవ గాత్రం!

ప్రస్తుతం దేశవ్యాప్తంగా సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్ ఇండియా మూవీ ఆర్ఆర్ఆర్. అగ్రదర్శకుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ఫ్రీడమ్ ఫైటర్స్ అల్లూరి సీతారామరాజు కొమరం భీమ్ క్యారెక్టర్లతో సినిమా రూపొందుతుంది. టాలీవుడ్ స్టార్స్ రాంచరణ్ తేజ్ అల్లూరిగా.. ఎన్టీఆర్ కొమరం భీమ్ పాత్రలలో నటిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ చివరిదశలో ఉంది. ఈ సినిమాను సాలిడ్ బడ్జెట్ తో డీవీవి దానయ్య నిర్మిస్తున్నారు. అయితే గతేడాది కాలంగా సినిమా గురించి ప్రేక్షకులు నిరీక్షస్తున్నారు. కానీ కరోనా మహమ్మారి కారణంగా సినిమా వాయిదా పడుతూ ఆలస్యం అవుతూ మొత్తానికి అక్టోబర్ 13న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇదిలా ఉండగా.. రాజమౌళి ప్రతి సినిమాకు ఎంఎం కీరవాణి మాత్రమే సంగీతం అందిస్తాడని తెలిసిందే. ఈసారి కూడా ఆర్ఆర్ఆర్ మ్యూజిక్ అదిరిపోతుందని ఎక్సపెక్ట్ చేస్తున్నారు ఫ్యాన్స్. అయితే తాజా సమాచారం ప్రకారం.. ఈ సినిమాలో ఓ ఎమోషనల్ పాటను కీరవాణి కుమారుడు యంగ్ టాలెంటెడ్ కాలభైరవ పాడినట్లు తెలుస్తుంది. ఆ పాట సినిమాకే హైలైట్ కాబోతుందని టాక్. మరి ఇదివరకు బాహుబలిలో కూడా ఎమోషనల్ సాంగ్ తో ఆకట్టుకున్నాడు కాలభైరవ. ఆ పాట సినిమాలోనే హైలైట్ అయింది. మరి ఈసారి కూడా అలాంటి మ్యాజిక్ రిపీట్ అవుతుందేమో చూడాలి. అలాగే కాలభైరవ ప్రస్తుతం మ్యూజిక్ డైరెక్టర్ గా కూడా బిజీ అవుతున్నాడు. ఇటీవలే కలర్ ఫోటో తెల్లవారితే గురువారం అనే సినిమాలకి సంగీతం అందించాడు.




# తెలుగులో సినిమాలు ఆయన కారణంగానే చేస్తున్నా



టాలీవుడ్ ఇండస్ట్రీలో బాలీవుడ్ హీరోయిన్స్ రాక ఇంకా రోజురోజుకి పెరుగుతూనే ఉంది. అలాగే బాలీవుడ్ ముద్దుగుమ్మలు కూడా తెలుగు సినిమాలవైపు మొగ్గు చూపుతున్నారు. కానీ కొందరు మాత్రమే అనుకోకుండా వస్తారు సెటిల్ అవుతుంటారు. కొందరు కావాలని వచ్చినా అదృష్టం లేక వెనుదిరిగి వెళ్ళిపోతారు. ప్రస్తుతం ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధంగా అయితే ఉంది యంగ్ బ్యూటీ సాయి మంజ్రేకర్. ఈ 22ఏళ్ల కుర్రభామ సౌత్ డెబ్యూనే పాన్ ఇండియా మూవీతో చేస్తోంది. అడవిశేష్ ప్రధానపాత్రలో తెరకెక్కిన మేజర్ అనే బయోపిక్ మూవీతో ఎంట్రీ ఇవ్వనుంది సాయి. అయితే ఈ సినిమా తెలుగుతో పాటు వివిధ భాషల్లో రిలీజ్ కాబోతుంది. ఇదిలా ఉండగా.. ఈ అమ్మడు తాజాగా తెలుగు సినిమాలు ఒప్పుకోవడానికి కారణం ఏంటని అడిగితే క్రేజీగా సమాధానం చెప్పింది. సాయి మాట్లాడుతూ.. "నేను తెలుగు సినిమాలు ఒప్పుకోవడానికి కారణం మా నాన్న(డైరెక్టర్ మహేష్ మంజ్రేకర్). ఆయనే సౌత్ వైపు ట్రై చేయమని ప్రోత్సాహం అందించారు. అలాగే నాకు భాష తెలియదు కాబట్టి తెలుగు సినిమానా అనే సందేహం ఉండేది. కానీ అయితే మా నాన్న చెప్పాడు.. మనకు లాంగ్వేజ్ అనేది ప్రాబ్లెమ్ కాదు. మన పెర్ఫార్మన్స్ మాట్లాడాలని చెప్పేసరికి ఓకే చెప్పేసాను. ప్రస్తుతం నా నిర్ణయం కరెక్ట్ అని హ్యాపీగా ఉన్నాను" అంటూ చెప్పుకొచ్చింది. సాయి మంజ్రేకర్ మేజర్ తో పాటుగా వరుణ్ తేజ్ సరసన గని సినిమాలో నటిస్తోంది. చూడాలి మరి ఈ వయ్యారి అదృష్టం ఎలా ఉందో.. సాయితో పాటుగా త్వరలో అనన్యపాండే దీపికా పదుకొనే తెలుగు డెబ్యూకి రెడీ అవుతున్నారు.

# మరోసారి మణిరత్నం సినిమాకు ఆటంకం..!




ఇండియన్ లెజెండరీ దర్శకులలో ఒకరు మణిరత్నం. ఆయన ఒక్కో సినిమా ఒక్కో లైబ్రరీ అంటూ చెబుతుంటారు సినీ సెలబ్రిటీలు. అలాగే మణిరత్నం మేకింగ్ స్టైల్ కు దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. కొన్నేళ్లుగా సరైన సాలిడ్ హిట్టుకోసం ట్రై చేస్తూనే ఉన్నారు. కానీ ఏ ఒక్కటి అంతలా ఆకట్టుకోలేకపోయింది. మణిరత్నం నుండి చివరిగా నవాబ్ అనే సినిమా వచ్చింది. కానీ ఆ సినిమా కూడా ఆశించిన ఫలితం దక్కించుకోలేదు. అందుకే ఇప్పుడు ఏకంగా పాన్ ఇండియా సినిమానే లైన్ లో పెట్టేసాడు మణిరత్నం. పొన్నియన్ సెల్వన్ అనే పేరుతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో సౌత్ స్టార్ యాక్టర్స్ అందరూ నటిస్తున్నారు. కానీ ఈ సినిమాకు మొదటినుండి షూటింగ్ వాయిదాపడుతూనే ఉంది. ఇటీవలే చిత్రబృందం పొన్నియన్ సెల్వన్ షూటింగ్ షెడ్యూల్ మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ప్లాన్ చేశారు. కానీ కరోనా సెకండ్ వేవ్ కారణంగా సినిమా షూటింగ్ అక్కడ కాన్సల్ అయిపోయింది. సరే దూరం వెళ్లకుండా చెన్నైలోనే షూటింగ్ కానిద్దాం అనుకుంటే ఇక్కడ కూడా అదే స్థాయిలో కరోనా పరిస్థితి నెలకొంది. అందుకే చెన్నైలో కూడా పొన్నియన్ షూటింగ్ జరిగే పరిస్థితి కనిపించడం లేదు. ప్రస్తుతం మణిరత్నం టీమ్ పరిస్థితులు చక్కబడితే జూన్ లో షూటింగ్ ప్రారంభిద్దాం అనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ సినిమాలో ఐశ్వర్యరాయ్ విక్రమ్ కార్తీ అతిథిరావు హైదరి జయం రవి త్రిష ఇలా చాలామంది స్టార్స్ నటిస్తున్నారు. ఈ సినిమాను లైకా ప్రొడక్షన్స్ మద్రాస్ టాకీస్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# అనీల్ సంక్రాంతి సెంటిమెంట్.. ఎఫ్3 ఫన్ ఆలస్యం





వెంకటేష్ మరియు వరుణ్ తేజ్ లు కలిసి నటించిన ఎఫ్ 2 సినిమా సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చి ఘన విజయంను సాధించిన విషయం తెల్సిందే. అనీల్ రావిపూడి సంక్రాంతికి వచ్చిన సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. కనుక అనీల్ రావిపూడికి సంక్రాంతి డైరెక్టర్ అనే పేరు కూడా వచ్చింది. గత ఏడాది సంక్రాంతికి సరిలేరు నీకెవ్వరు సినిమాతో వచ్చిన అనీల్ రావిపూడి కరోనా వల్ల ఈ ఏడాది సంక్రాంతిని మిస్ చేసుకున్నాడు. వచ్చే ఏడాది సంక్రాంతి కంటే ముందే ఎఫ్ 3 ని తీసుకు రావాలనుకున్నారు. ఆగస్టులో ఎఫ్ 3 ని విడుదల చేయాలనుకున్నా కరోనా సెకండ్ వల్ల విడుదల వాయిదా వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. నిర్మాత దిల్ రాజు ఈ సినిమాను అనుకున్న సమయంకు పూర్తి చేసి విడుదల విషయంలో తమ నిర్ణయాన్ని మార్చుకున్నట్లుగా తెలుస్తోంది. ఆగస్టులో సినిమాను విడుదల చేసే అవకాశం ఉన్నా కూడా కరోనా టెన్షన్ ఇంకా ఉండే అవకాశం ఉంది. దాంతో పాటు చాలా సినిమాలు అప్పుడు విడుదలకు ఉన్నాయి. కనుక సంక్రాంతి వరకు సినిమాను వాయిదా వేసి అనీల్ రావిపూడి సెంటిమెంట్ ప్రకారం విడుదల చేయాలనే నిర్ణయానికి వచ్చారంటూ మీడియా వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఎఫ్ 2 లో భార్య భర్త ప్రియుడు ప్రియురాలి మధ్య సరిగే సంఘటనలు భర్త ప్రియుడు ఎలా ఇబ్బందులు పడ్డారు అనేది ఫన్నీగా దర్శకుడు చూపించాడు. ఎఫ్ 3లో మాత్రం సినిమా కథ మొత్తం డబ్బు సంపాదన పై ఉంటుందని అంటున్నారు. సినిమా లో ప్రత్యేక ఆకర్షణ గా సునీల్ నిలువబోతున్నాడు. అన్ని విధాలుగా ఎఫ్ 3 పై అంచనాలు భారీగా ఉన్నాయి. కనుక మెల్లగా సంక్రాంతికి వస్తే ఇది కూడా వంద కోట్ల సినిమా అవుతుందని ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మేలో పట్టాలెక్కనున్న మక్కల్ సెల్వన్ థ్రిల్లర్ మూవీ..!



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ సౌత్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి జంటగా ఓ బాలీవుడ్ మూవీ తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాను సస్పెన్స్ థ్రిల్లర్ గా దర్శకుడు శ్రీరామ్ రాఘవన్ రూపొందించనున్నాడు. ఇదివరకే అందధున్ అనే నేషనల్ అవార్డు విన్నింగ్ మూవీ తెరకెక్కించిన శ్రీరామ్ రాఘవన్ ఇప్పుడు కత్రినా – విజయ్ లతో సినిమా ప్రకటించే సరికి సినిమా పై ఆసక్తి ఏర్పడింది. ఇదివరకే షూటింగ్ ప్రారంభం కావాల్సిన ఈ సినిమా కరోనా కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. అయితే ఇటీవలే ఈ థ్రిల్లర్ మూవీకి 'మేరీ క్రిస్మస్' అనే టైటిల్ ఖరారు చేశారు మేకర్స్. ఈ సినిమాను రమేష్ టౌరని సంజయ్ రౌత్రే సంయుక్తంగా నిర్మించనున్నారు. ఇదిలా ఉండగా.. తాజాగా ఈ సినిమా షూటింగ్ కు సంబంధించి ఓ క్రేజీ న్యూస్ బాలీవుడ్ వర్గాలలో చక్కర్లు కొడుతోంది. అదేంటంటే.. మేరీ క్రిస్మస్ మూవీ షూటింగ్ వచ్చే నెల అంటే మే నెలలో ప్రారంభం కాబోతుందని సమాచారం. ఇప్పటికే ప్రీ–ప్రొడక్షన్ పనులు ముగించుకున్న ఈ సినిమా షూటింగ్ మే రెండో వారం ప్రారంభించి సెప్టెంబర్ వరకు కంప్లీట్ చేయాలనే ప్రణాళికలో ఉన్నట్లు మేకర్స్ తాజా ఇంటర్వ్యూలో తెలిపారు. ప్రస్తుతం ముంబైలో పరిస్థితి బాగాలేనందుకు సినిమా షూట్ గోవాలో ప్లాన్ చేస్తున్నారట. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం కత్రినా చేతినిండా భారీ సినిమాలతో బిజీగా ఉంది. సల్మాన్ సరసన టైగర్–3 చేస్తూనే మరోవైపు ఫోన్ బూత్ సూర్యవంశీ అలీ అబ్బాస్ జాఫర్ సినిమాలు లైన్ లో పెట్టింది. మరోవైపు విజయ్ కూడా అసలు ఖాళీ లేకుండా తమిళ సినిమాలతో బిజీగా ఉన్నాడు. చూడాలి మరి మే లో అయినా షూటింగ్ మొదలవుతుందేమో..!




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989